# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
3-5-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 43

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

**రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం 6వేల కోట్లు చెల్లింపు**

**జూన్ 1లోగా ఆరోగ్య భద్రతా కార్డులను అందిస్తాం**

**ఉద్యోగ సంఘాలతో భేటీలో సిఎం రేవంత్ రెడ్డి**

హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్): వంద రోజుల్లో ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం రూ.6వేల కోట్లు చెల్లిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ నిధుల ఖర్చు ప్రాధాన్యతలు ఉద్యోగులే నిర్ణయిస్తారని చెప్పారు. ఉద్యోగుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం మరోమారు భరోసా ఇచ్చారు. ఈ మేరకు సంఘాల నాయకులతోశనివారం

- మిగతా 2వ పేజీలో

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సీరియస్ నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నారా? తనకు మంత్రి పదవి రాదు అని డిసైడ్ అయ్యారా? కఠిన నిర్ణయం తీసుకోకుంటే ఇబ్బంది తప్పదని భావిస్తున్నారా? కాంగ్రెస్ పార్టీలో ఉంటే మంత్రి పదవి వచ్చే ఛాన్స్ లేదన్న నిర్ణయానికి వచ్చారా? అందుకే పక్క చూపులు చూడడం ప్రారంభించారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. గత కొద్దిరోజులుగా కాంగ్రెస్ నాయకత్వం పై ఆగ్రహంతో గడిపారు రాజగోపాల్ రెడ్డి. నిత్యం అనుచిత వ్యాఖ్యలు చేస్తూనే వచ్చారు.



## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బిగ్ స్టెప్!

**విస్తరణలో మంత్రిగా ఛాన్స్ ఇవ్వకపోతే...**

**గులాబీ పార్టీలో చేరిక?**

**కేటీఆర్ స్ట్రాంగ్ హామీ**

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో: అయితే ఇటీవల కొంత సైలెంట్ అయ్యారు. పెద్దలతో సఖ్యత పెంచుకున్నారు. అయితే మంత్రివర్గ విస్తరణలో పదవి రాకుంటే మాత్రం ఆయన సీరియస్ నిర్ణయం దిశగా అడుగులు వేస్తారని తెలుస్తోంది.

మొన్నటి ఎన్నికలకు ముందు..

2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో చేరారు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. ఆ ఎన్నికల్లో మునుగోడు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. మంత్రి పదవి ఆశించారు. కానీ ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి ఆయన సోదరుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డికి అవకాశం ఇచ్చింది కాంగ్రెస్ హై కమాండ్.




- మిగతా 2వ పేజీలో



## ఆ నేతలంతా తెలంగాణ రాష్ట్ర సేనలోకి క్యూ!


**గులాబీ పార్టీలో అవకాశం దక్కని నాయకులు కవిత చెంతకు**

**రోజుకో నేత చొప్పున చేరిక**

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:

కవిత పక్కా పొలిటికల్ వ్యూహంతో అడుగులు వేస్తున్నారు తెలంగాణలో. గులాబీ పార్టీని విభేదించిన ఆమె తెలంగాణ రక్షణ సేన పేరుతో మళ్లీ టిఆర్ఎస్ను పునరుద్ధరించారు.

మిగతా 2,3లో



## రాజ్యసభకు మంద కృష్ణ మాదిగ!

**ఏపీ నుంచి పంపించాలని బిజెపి నిర్ణయం**

**తెలంగాణలో ఎస్సీ ఉపకులాల ఓట్లపై గురి**

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో : తెలంగాణలో ఎలాగైనా అధికారంలోకి రావాలని భావిస్తోంది భారతీయ జనతా పార్టీ. అక్కడ

మిగతా 3,లో



## ఎమ్మెల్యేలను కాపాడుకోవడం ఎలా?

- నమ్మకస్తులతో కోర్ కమిటీని ఏర్పాటు చేసిన విజయ్
- హంగ్ వస్తే టీవీకే పార్టీ ఎమ్మెల్యేలకు ప్రలోభాలు
- ముందుగానే పసిగట్టిన దళపతి

క్రైమ్ మిర్రర్, ఎలక్షన్ డెస్క్: తమిళనాడులో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ఫలితాల ప్రకటనకు మరికొద్ది గంటలే వ్యవధి ఉంది. దీంతో అన్ని రాజకీయ పార్టీలు అంచనాల్లో తలమునకలై ఉన్నాయి. కచ్చితంగా హాంగ్ వచ్చేలా ఉంది. సర్వే సంస్థలన్నీ దీనినే చెబుతున్నాయి. ఒకవేళ హంగ్ ఏర్పడితే విజయ్ పార్టీ పాత్ర ఏంటి అనేది ఇప్పుడు ప్రశ్న. రాష్ట్రంలో ఏ కూటమికి కూడా 118 సీట్ల మ్యాజిక్ ఫిగర్ రాకుంటే విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ నిర్ణయాత్మక శక్తిగా మారనుంది. విజయ్ మొదటి నుంచి తన ప్రచారంలో అధికారంలో వాటా అనే నినాదాన్ని బలంగా వినిపిస్తున్నారు. తద్వారా ముఖ్యమంత్రి

- మిగతా 2వ పేజీలో



## సర్వోదయ తెలంగాణ కోసం పాంచజన్యం పూరించాం

**అన్ని వర్గాల ప్రజల సంక్షేమం లక్ష్యంగా పోరాటం**

**ప్రజలకు విద్య, వైద్యం కోసం ప్రత్యేక దృష్టి**

**ప్రతి అంశంపైనా స్పష్టమైన విధానంతో సాగుతాం**

**మీట్‌ద ప్రెస్ కార్యక్రమంలో కవిత**

హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్): తెలంగాణ రక్షణసేన ఐదు అంశాలను ప్రధాన అజెండాగా తీసుకుందని కల్వకుంట్ల కవిత అన్నారు. పాంచజన్యం పూరించామని, ఇక విజయపథంలోకి

## విజయసాయిరెడ్డి రీఎంట్రీ!



**జగన్మోహన్ రెడ్డి గ్రీన్ సిగ్నల్**

**జూలైలో వైసీపీలో చేరే అవకాశం**

వైసీపీలోకి విజయసాయిరెడ్డి రీఎంట్రీ ఇస్తారా? జగన్మోహన్ రెడ్డి రాయబారం పంపారా? పాత సంగతులు మరిచి పార్టీలోకి రావాలని ఆహ్వానించారా? ఏపీ పొలిటికల్ సర్కిల్ లో ఇదే ఆసక్తికర చర్చ. మద్యం కుంభకోణం కేసులో ఇటీవల ఈడి విచారణ చేపట్టిన సంగతి తెలిసిందే. విజయసాయి రెడ్డి ఇంట్లో కూడా తనిఖీలు జరిపింది. ఆ సమయంలో నేరుగా సీఎం చంద్రబాబుపై విమర్శలు చేశారు

క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:

విజయసాయిరెడ్డి. పైగా మీడియాలో ఎంట్రీ తో పాటు రాజకీయ పార్టీ ఏర్పాటు చేస్తానని ప్రకటించారు. అయితే అది ఎమోషనల్ బ్లాక్మెయిల్ లో భాగం అని ప్రచారం నడిచింది. కానీ ఇప్పుడు విజయసాయిరెడ్డిని వైసీపీలోకి రప్పించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రచారం నడుస్తోంది.

జగన్ తో సుదీర్ఘ ప్రయాణం..

- మిగతా 2వ పేజీలో

## 200 సీట్లలో గెలవబోతున్నాం

**ఎగ్జిట్ పోల్స్ నమ్మబోమన్న మమత**

2లో



## ఉత్తమ్ కెసిఆర్ కోవర్ట్

**పౌరసరఫరాలో అత్యంత అవినీతి**

**నిజామాబాద్ ఎంపి అర్విండ్ ఆరోపణలు**



## జనసేన రాజ్యసభ పదవి ఆయనకే!

**రేసులో ముందంజలో లింగమనేని రమేష్**

**తాజాగా మరో పారిశ్రామికవేత్త బండారు నరసింహారావు పేరు**

**టాలీవుడ్ ప్రముఖ నిర్మాత సైతం ప్రయత్నాల్లో..**

క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో: ఏపీలో రాజ్యసభ ఎన్నికల సందడి మొదలైంది. జూన్లో ఓ నలుగురు రాజ్యసభ సభ్యులు పదవీ విరమణ చేయనున్నారు. రాష్ట్రంలో



# ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు పలు హామీలు ఇచ్చారు. పీఆర్సీపై తక్షణమే రిపోర్టు అందించాలని అధికారుల కమిటీని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. రిపోర్టు ఆధారంగా పీఆర్సీపై నిర్ణయం తీసుకుంటామని రేవంత్ భరోసా ఇచ్చారు. జూన్ 1లోగా ఆరోగ్య భద్రతా కార్డులనూ ఉద్యోగులకు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రతీ రెండు నెలలకోసారి గుర్తింపు సంఘాలు సమావేశమై సమస్యలపై ప్రభుత్వానికి రిపోర్టు అందించాలని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏ పథకాన్ని ప్రకటించినా ఉద్యోగులు భుజాన వేసుకుని పని చేశారని ప్రశంసించారు. వారి సహకారంతోనే ప్రభుత్వ సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేయగలుగుతున్నామని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగుల కోసమే మొదటి నిర్ణయం తీసుకున్నామని గుర్తు చేశారు. ఉద్యోగులకు ప్రతీ నెలా మొదటి తారీకునే జీతాలు అందేలా చర్యలు చేపట్టినట్లు రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఉద్యోగ సంఘాలు స్వేచ్ఛగా ఎన్నికలు నిర్వహించుకునేలా అవకాశం కల్పించామన్నారు. ఉద్యోగుల బదిలీల విషయంలో గందరగోళం తలెత్తకుండా ప్రణాళిక ప్రకారం చేసినట్లు చెప్పుకొచ్చారు. ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న టీచర్ల బదిలీలనూ ఎలాంటి వివాదం లేకుండా పూర్తి చేశామన్నారు. ఉద్యోగుల ఆరోగ్య భద్రతా కార్డుల ప్రతిపాదనపైనా ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందన్నారు. ఈ రెండేళ్ల ప్రజా ప్రభుత్వంలో 67,760 ఉద్యోగ నియామకాలు చేపట్టినట్లు ఆయన చెప్పుకొచ్చారు. 'ఇది ఫ్రెండ్లీ ప్రభుత్వం.. మీ సమస్యలను పరిష్కరించే బాధ్యత మాది' అంటూ సీఎం రేవంత్ రెడ్డి భరోసా కల్పించారు.

# జనసేన రాజ్యసభ పదవి ఆయనకే!

(మొదటి పేజీ తరువాయి)

కూటమి ఏకపక్ష విజయంతో ఆ నాలుగు రాజ్యసభ సీట్లు కూటమికి దక్కనున్నాయి. అయితే పదవి విరమణ చేస్తున్న వారిలో టిడిపికి చెందిన సానా సతీష్ ఉన్నారు. ఆయన ఏడాది కిందట రాజ్యసభకు ప్రమోట్ అయ్యారు. అప్పట్లోనే ఆయనకు రెండోసారి రెన్యువల్ ఉంటుందని హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు ఆయననే కొనసాగించనున్నారు. మిగతా మూడు రాజ్యసభ పదవులు కూటమి పార్టీలు చెరో ఒకటి తీసుకోనున్నాయి. అందులో ఒకటి కచ్చితంగా జనసేన కు లభిస్తుంది. అయితే ఇది జనసేనకు తొలి రాజ్యసభ పదవి. ఆ పార్టీకి ఇప్పటివరకు లోక్సభలో మాత్రమే ప్రాతినిధ్యం ఉంది. అందుకే రాజ్యసభ జనసేనలో ఎవరికి ఇస్తారు అనేది ఇప్పుడు హాట్ టాపిక్.

**నాగబాబుకి తొలి ఛాన్స్..**

వాస్తవానికి జనసేన ద్వారా రాజ్యసభకు నాగబాబును పంపించాలన్నది ఒక వ్యూహం. అయితే గతసారి వివిధ సమీకరణలో భాగంగా నాగబాబుకు చాన్స్ దక్కలేదు. దీంతో సీఎం చంద్రబాబు నాగబాబును ఏపీ క్యాబినేట్లోకి తీసుకుంటామని ప్రకటన చేశారు. అన్నట్టుగానే నాగబాబు కు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. అయితే మారిన పరిస్థితుల నేపథ్యంలో నాగబాబుకు ఇప్పుడు రాజ్యసభకు పంపిస్తారన్న ప్రచారం సాగుతోంది. అయితే ఇప్పటికే ఉన్న ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయించి.. రాజ్యసభకు ప్రమోట్ చేస్తారా? అనే ప్రశ్న ఉత్పన్నం అవుతోంది. అయితే త్వరలో మంత్రివర్గ విస్తరణలు నాగబాబు కు ఛాన్స్ ఖాయం అని ప్రచారం జరుగుతోంది. అందుకే రాజ్యసభకు పంపించకపోవచ్చు అనేది ఒక వాదన.

**లింగమనేని వైపు మొగ్గు..**

ఆది నుంచి జనసేనలో రాజ్యసభ పదవి అంటే పారిశ్రామికవేత్త లింగమనేని రమేష్ పేరు వినిపిస్తోంది. సాధారణంగా రాజ్యసభ అనేది పారిశ్రామిక వర్గాల నుంచి భర్తీ చేస్తుంటారు. అయితే ఇప్పుడు లింగం అనే నేను రమేష్ పేరు ప్రముఖంగా వినిపిస్తుండడంతో ఆయనకు ఖరారు అవుతుందని జనసేన వర్గాలు చెబుతున్నాయి. పైగా ఆయన సీఎం చంద్రబాబు కు అత్యంత సన్నిహితుడు కూడా. ప్రస్తుతం చంద్రబాబు నివాసం ఉంటున్న ఇల్లు లింగమనేని రమేష్ ది. మొన్నటి ఎన్నికల్లోనే జనసేన తరపున రమేష్ పోటీ చేయాల్సి ఉంది. కానీ వివిధ సమీకరణలో భాగంగా ఛాన్స్ దక్కలేదు. అందుకే ఆయనను ఈసారి రాజ్యసభకు పంపిస్తారని ఒక ప్రచారం అయితే ఆది నుంచి ఉంది. అయితే చివరి నిమిషంలో చేర్పులో మార్పులు సంభవిస్తే తప్ప లింగమనేని రమేష్ అభ్యర్థి అవుతారని ఒక ప్రచారం జోరుగా సాగుతోంది.

**ఆ ఇద్దరు పేర్లు కొత్తగా..**

అయితే తాజాగా మరో పారిశ్రామికవేత్త పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది.

సిద్దార్థ్ ఇన్ఫ్రా టెక్ ఎండీ బండారు నరసింహ రావు పేరు ఖరారు చేస్తారని తెలుస్తోంది. ఆయన 2024 ఎన్నికల్లో జనసేన తరపున ఎంపీగా పోటీ చేయాలని చూశారు. కానీ అవకాశం చిక్కలేదు. అందుకే రాజ్యసభకు ఛాన్స్ ఇస్తారని తెలుస్తోంది. ఇంకో వైపు టాలీవుడ్ ప్రముఖ నిర్మాత పేరు కూడా వినిపిస్తోంది. తెలుగులో వరుస సినిమాలు చేస్తున్న ఆ నిర్మాత సైతం రాజ్యసభ పదవి విషయంలో ప్రయత్నాల్లో ఉన్నట్లు ప్రచారంలో ఉంది. మరి ఏం జరుగుతుందో చూడాలి. పవన్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

# 200 సీట్లలో గెలవబోతున్నాం

కోల్‌కతా: పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అన్నారు. ఈనెల 4న కౌంటింగ్ జరుగనుండటంతో కౌంటింగ్ ఏజెంట్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శనివారంనాడు ఆమె మాట్లాడారు. '200కు పైగా సీట్లతో మనం గెలవబోతున్నాం' అని ఈ సందర్భంగా మమతా బెనర్జీ ధీమా వ్యక్తం చేశారు. ఎగ్జిట్ పోల్స్ కేవలం స్టాక్ మార్కెను మభ్యపెట్టేందుకే తప్ప మరొకటి కాదని, 2021, 2024లోనూ వాళ్లు ఇదే చేశారని, ఇప్పుడు కూడా జరిగిందదేనని మమతా బెనర్జీ వివరించారు. సీఏపీఎఫ్ దౌర్యనాలకు గురైన టీఎంసీ కార్యకర్తలకు రాబోయే రోజుల్లో తాము రివార్డులిస్తామని చెప్పారు. కాగా, రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 15 పోలింగ్ కేంద్రాల్లో శనివారంనాడు రీపోలింగ్ జరిగింది. పెద్ద ఎత్తున ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ క్రమంలో సౌత్ 24 పరగణాల జిల్లాలోని ఫాల్టాలో టీఎంసీ, బీజేపీ మద్దతుదారుల మధ్య ఘర్షణలు సైతం చోటుచేసుకున్నట్టు అధికారులు తెలిపారు. ఉదయం 11 గంటల వరకూ ఎలాంటి ఘటనలు జరగనప్పటికీ ఫాల్టాలో స్థానికులు ఆందోళన బాటపట్టడం ఉద్రిక్తతలకు దారితీసింది. టీఎంసీ గూండాలు తమను బెదిరిస్తున్నారని, కేంద్ర బలగాలైన సీఏపీఎఫ్‌ను మోహరించి తమకు రక్షణ కల్పించాలని స్థానికులు రోడ్లపైకి వద్ద ఆందోళనలకు దిగారు. అధికారులు వెంటనే స్పందించడంలో సీఆర్‌పీఎఫ్, ఆర్‌పీఎఫ్ దళాలను మోహరించారు.

# ఎమ్మెల్యేలను కాపాడుకోవడం ఎలా?

(మొదటి పేజీ తరువాయి)

పదవి ఇవ్వాలని ఆయన పట్టుబట్టే అవకాశం ఉంది. అయితే అన్నింటికీ మించి తమిళనాడు రాజకీయాలను అధిగమించడం.. తన పార్టీ ఎమ్మెల్యేలను కాపాడుకోవడం విజయ్ ముందున్న అతిపెద్ద సవాల్.

**డీఎంకే నుంచి నో ఛాన్స్**

అయితే మెజారిటీ సర్వేలు డీఎంకేకు అనుకూలంగా ఉన్నాయి. కానీ ఒకవేళ హంగ్ వస్తే.. డీఎంకే అతిపెద్ద పార్టీగా అవతరిస్తే.. సీఎం పదవి వదులుకునేందుకు స్టాలిన్ ఇష్టపడరు. అందుకే డీఎంకే వైపు వెళ్లకుండా.. తన డిమాండ్లను తలొగ్గే కూటమి వైపు విజయ్ మొగ్గు చూపవచ్చు. డీఎంకేను అధికారానికి దూరం చేయడమే లక్ష్యంగా బిజెపి- అన్నా డీఎంకే కూటమి ఒక ప్రత్యేక వ్యూహాన్ని అమలు చేసే అవకాశం ఉంది. డీఎంకే మెజారిటీకి స్వల్ప దూరంలో నిలబడి పోతే మాత్రం ఆ పార్టీని అడ్డుకునేందుకు ఎంత దాకైనా అన్న డీఎంకే ముందుకెళ్తుంది. విజయ్ కు ముఖ్యమంత్రి పదవి ఆఫర్ చేసి.. బయట నుంచి మద్దతు ఇచ్చేందుకు కూడా సిద్ధపడనుంది. కేవలం డిఎంకె అధికారంలోకి రాకుండా ఉండేందుకు చెక్ పెట్టాలి అనేది అన్న డీఎంకే ఆలోచన. పైగా ఐదేళ్లపాటు విజయ్ ఇమేజ్ను ఉపయోగించుకొని కూటమిని మరింత అభివృద్ధి చేయాలని చూస్తుంది బిజెపి.

**అంగీకరిస్తారా? లేదా..**



బిజెపి నేతృత్వంలోని అన్నాడీఎంకే నుంచి ముఖ్యమంత్రి పదవి ఆఫర్ వస్తే విజయ్ అంగీకరిస్తారా? అనేది కూడా ఒక అనుమానం. ఎన్నికలకు ముందు పొత్తు కుదుర్చుకోవాలని చూసింది విజయ్ తో బిజెపి. చాలా రకాలుగా ఒత్తిళ్లు చేసింది కానీ కుదరలేదు. ద్రవిడ సిద్ధాంత భావజాలం నుంచి బయటకు వెళ్తే తన పార్టీకి భవిష్యత్తు ఉండదని విజయ్ భావించారు. అయితే ఇప్పుడు స్నేహ హస్తం అందించేందుకు బిజెపి ముందుకు వస్తే విజయ్ అంగీకరిస్తారా లేదా అనేది కూడా అనుమానమే. కానీ డిఎంకెను చెక్ పెట్టాలంటే అన్న డిఎంకెతో చేతులు కలపాల్సిన అనివార్య పరిస్థితి విజయ్ ది.

**ఎమ్మెల్యేలను కాపాడుకునేందుకు..**

ప్రస్తుతం హంగ్ వస్తే విజయ్ ముందు ఉన్న కర్తవ్యం ఎమ్మెల్యేలను కాపాడుకోవడం. అది అంత ఈజీ కూడా కాదు. ఎందుకంటే అన్నా డిఎంకె కూటమికి కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మద్దతు ఉంది. మరోవైపు తమిళనాడులో అధికార పార్టీగా డీఎంకే ఉంది. ఆ రెండు పార్టీల మధ్య తమ సొంత పార్టీ ఎమ్మెల్యేలను కాపాడుకోవడం ఇప్పుడు విజయ్ ముందు ఉన్న కర్తవ్యం. ప్రధానంగా డీఎంకే ఊరికే కూర్చోదు. తప్పకుండా విజయ్ పార్టీ ఎమ్మెల్యేలను ప్రలోభ పెడుతుంది. ఒక నటుడి కింద పనిచేయడం కంటే.. బలమైన పునాది ఉన్న డీఎంకే లో చేరడం మేలు అని విజయ్ ఎమ్మెల్యేలను ఆకర్షించే అవకాశం ఉంది. విజయ్ పార్టీ నుంచి గెలిచే ఛాన్స్ ఉన్న నేతలతో డీఎంకే ఇప్పటికే సంప్రదింపులు జరుపుతున్నట్లు కూడా వార్తలు వస్తున్నాయి. అందుకే కింగ్ మేకర్ కావాలనుకుంటున్న విజయ్ ముందుగానే జాగ్రత్తపడుతున్నారు. తనకు అత్యంత నమ్మకస్తులతో ఒక కోర్ కమిటీని ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యేల భద్రతపై కసరత్తు చేస్తున్నారు. అయితే ఈ భారీ అంచనాలకు మే 4న బ్రేక్ పడనుంది.


# విజయసాయిరెడ్డి రీఎంట్రీ!

(మొదటి పేజీ తరువాయి)

వైయస్ జగన్మోహన్ రెడ్డి వెంట సుదీర్ఘకాలం ప్రయాణం చేశారు విజయసాయిరెడ్డి. వైయస్ కుటుంబ ఆడిటర్ గా ఉన్న విజయసాయిరెడ్డి.. జగన్మోహన్ రెడ్డి పరిశ్రమలు ఏర్పాటు చేయడంతో దగ్గరయ్యారు. ఈ క్రమంలోనే జగన్ అక్రమాస్తుల కేసులో ఏ2 నిందితుడిగా మారారు. అలా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటులో కూడా కీలక భూమిక పోషించారు. ఆ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు జగన్మోహన్ రెడ్డికి మించి కృషి చేశారు. అందుకే జగన్మోహన్ రెడ్డి సైతం ఎనలేని ప్రాధాన్యం ఇచ్చారు విజయసాయిరెడ్డికి. అయితే మొన్నటి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది. పార్టీలో ప్రాధాన్యత తగ్గిందని భావించి విజయసాయిరెడ్డి ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. ఆ పార్టీ ద్వారా వచ్చిన రాజ్యసభ పదవిని సైతం వదులుకున్నారు. ఇకనుంచి వ్యవసాయం చేసుకుంటానని చెప్పిన విజయసాయిరెడ్డి మనసు మార్చుకున్నారు. తిరిగి రాజకీయాల్లోకి ప్రవేశిస్తానని చెప్పారు. కూటమి పార్టీలో ఛాన్స్ లేకపోవడంతో సొంతంగానే పార్టీ ఏర్పాటుకు సన్నాహాలు ప్రారంభించారు. మరోవైపు మీడియాలో ప్రవేశించి మూడు భాషల్లో చానల్స్ ను పెట్టేందుకు అన్ని సన్నాహాలు ప్రారంభించారు.

**ప్రత్యేక పిలుపు..**

అయితే ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి విజయసాయి రెడ్డికి పిలుపు వచ్చినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆ పార్టీకి విజయసాయి రెడ్డి లాంటి దూకుడు కలిగిన నేతలేరు. గతంలో వైసిపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చాలా దూకుడుగా ఉండేవారు విజయసాయిరెడ్డి. పార్టీ అనుబంధ విభాగాలను, సోషల్ మీడియా వింగ్ కు నాయకత్వం



వహించేవారు. ఈ క్రమంలో పార్టీలో నెంబర్ 2 గా ఎదిగారు. అయితే ఇప్పుడు విజయసాయిరెడ్డి లేని లోటు స్పష్టంగా కనిపిస్తోంది. అందుకే జగన్మోహన్ రెడ్డి సన్నిహితులు ఆయనకు సలహా ఇచ్చినట్లు సమాచారం. విజయసాయిరెడ్డి ని పార్టీ లోకి రప్పించి కీలక బాధ్యతలు కట్టబెడితే పార్టీకి మైలేజ్ వస్తుందని సూచనలు చేసినట్లు సమాచారం. అయితే ఇప్పటికే విజయసాయిరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ద్వారా వచ్చిన రాజ్యసభ పదవిని వదులుకున్నారు. మద్యం కుంభకోణం కేసుకు సంబంధించిన వివరాలను ప్రత్యేక దర్యాప్తు బృందానికి అందించారు. ఈ క్రమంలో జగన్మోహన్ రెడ్డి మాత్రం కాస్త ఇబ్బందిగానే ఉన్నారు. కానీ సన్నిహితులు మాత్రం విజయసాయిరెడ్డి పార్టీలోకి రప్పించుకోవడమే మేలని సలహా ఇస్తున్నారట. మరోవైపు విజయసాయిరెడ్డి సైతం తన రాజకీయ పున ప్రవేశం జూలైలో ఉంటుందని చెప్పుకొచ్చారు. తద్వారా ఆయన జూలైలో వైసీపీలో చేరడం ఖాయమని ప్రచారం నడుస్తోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బిగ్ స్టెప్!

అయితే రాజగోపాల్ రెడ్డికి అవకాశం ఇవ్వాలనుకుంటే ఆ ఇద్దరిలో ఒకరిని తప్పించడం అనివార్యం. కానీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్ల వీర విధేయత కలిగిన నేత. దాదాపు మూడు దశాబ్దాలకు పైగా రాజకీయ అనుభవం ఉంది. అతడిని తప్పితే సాహసం కాంగ్రెస్ చెయ్యదు. మరోవైపు ఉత్తంకుమార్ రెడ్డి కూడా సీనియర్ మోస్ట్ లీడర్. ఆయనను పార్టీ వదులుకోదు. మా ఇద్దరూ ఉండగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి అందని ద్రాక్ష.

**కేటీఆర్ తో భేటీ..**

అయితే మంత్రివర్గ విస్తరణలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి అవకాశం ఇవ్వకుంటే ఆయన సీరియస్ గా ఒక నిర్ణయానికి వచ్చే అవకాశం ఉంది. ఇటీవల ఆయన కేటీఆర్ తో కలిసినట్లు తెలంగాణ పొలిటికల్ సర్కిల్లో ఒక ప్రచారం ఉంది. కాంగ్రెస్ పార్టీలో మంత్రి పదవి రాకుంటే.. గులాబీ పార్టీలో చేరి ఆ పదవియోగ్యం కలిగించుకుంటారని తెలుస్తోంది. కేటీఆర్ సైతం తమ పార్టీలోకి వస్తే సముచిత స్థానంతో పాటు.. పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మంత్రి పదవి ఇస్తామని ఆఫర్ చేసినట్లు సమాచారం. అయితే ఇంకా ఎన్నికలకు రెండున్నర సంవత్సరాల సమయం ఉంది. ఎన్నికల ముంగిట కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఒక కీలక నిర్ణయం తీసుకునే ఛాన్స్ కనిపిస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..





# ఆ నేతలంతా తెలంగాణ రాష్ట్ర సేనలోకి క్యూ!

(మొదటి పేజీ తరువాయి)

అయితే నేరుగా తెలంగాణ రాష్ట్ర సమితి కాకుండా.. రక్షణ పేరుతో గట్టిగానే వ్యూహం రూపొందించుకున్నారు. అయితే రాజకీయ అవకాశాలు లేక.. చాన్స్ కోసం ఎదురుచూస్తున్న నేతలను బాగానే ఆకర్షిస్తున్నారు కవిత. సాదాసీదా నేతలను కూడా వెలుగులోకి తెచ్చి పార్టీలో చేర్పించుకుంటున్నారు. వ్యూహాత్మకంగా రోజుకొకరి చొప్పున చేరిక ఉండేలా ప్రణాళికలు రూపొందించుకున్నారు. తద్వారా తన పార్టీని, తాను నిత్యం వార్తల్లో ఉండేలా చూసుకుంటున్నారు.

**అవకాశాల కోసం వెయిటింగ్..**

తెలంగాణలో ఎన్ని పార్టీలు పుట్టుకొచ్చిన అవకాశాల కోసం చాలా మంది నేతలు వెయిటింగ్ లో ఉన్నారు.. ప్రధానంగా గులాబీ పార్టీలో తెలంగాణ శక్తుల ఏకీకరణ పేరుతో చాలామంది నేతలను అప్పట్లో చేర్చుకున్నారు. అయితే అవకాశాలు దక్కింది మాత్రం కొందరికే. అవకాశాల కోసం ఇప్పటికీ ఎదురుచూస్తున్నవారికి తెలంగాణ రాష్ట్ర సేన అనేది ఒక రాజకీయ కేంద్రంగా మారింది. గతంలో రాజకీయాల్లో కీలకంగా ఉండి.. తరువాత గుర్తింపు దక్కని చాలామంది నేతలు ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర సేన వైపు చూస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణలో నేతల చూపు కాంగ్రెస్ వైపు ఉంది. ఇంకోవైపు ప్రతిపక్షం కోసం బిజెపి వర్సెస్ బి ఆర్ఎస్ అన్నట్టు పరిస్థితి ఉంది. ఈ క్రమంలో ఏదో ఒక రాజకీయ ఉనికి చాటుకోవాలనుకున్న నేతలు చాలామంది ఉన్నారు. అటువంటివారిని ప్రత్యేకంగా ఆహ్వానిస్తోంది తెలంగాణ రాష్ట్ర సేన.

**రివర్స్ వ్యూహాలతో కవిత..**

కవిత తెలంగాణలో రివర్స్ వ్యూహాలతో ఆకట్టుకుంటున్నారు. రాజకీయంగా ఆదరణ కోల్పోయిన వారైనా, పాత పరిచయాలు ఉన్న నేతలతో నిరంతర సంప్రదింపులు జరుపుతూ.. రోజుకో నాయకుడిని పార్టీలో చేర్చుకునేలా ప్రణాళిక సిద్ధం చేశారు. దీనివల్ల పార్టీకి క్యాడర్ పరంగా బలం చేకూరడమే కాకుండా.. తాను టార్గెట్ చేసిన గులాబీ పార్టీ బలహీనపడుతుంది అనేది కవిత అంచనా. ఇటీవల కెసిఆర్ పార్టీని సమూల ప్రక్షాళన చేశారు. నియోజకవర్గాల్లో బలమున్న నేతలను రంగంలోకి దించుతామని చెప్పారు. దీంతో చాలామంది నేతల్లో అభద్రతాభావం ఏర్పడింది. అటువంటి వారితో ముందుగానే సంప్రదింపులు జరుపుతున్నారు కవిత. వారిని తన పార్టీ వైపు తిప్పుకునేలా ప్రణాళిక సిద్ధం చేశారు. మొత్తానికి అయితే అవకాశాలు లేని నేతలకు తెలంగాణ రాష్ట్ర సేన అనేది గొప్ప వేదికగా నిలుస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు.

# ఉత్తమ్ కెసిఆర్ కోవర్ట్

హైదరాబాద్,మే2: కాంగ్రెస్ నేతలకు ఎంపీ ధర్మపురి అర్వింద్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. దేశవ్యాప్తంగా గ్యాస్ ధరలు పెరగడానికి కారణం తెలియక రాహుల్‌గాంధీ పిల్ల చేష్టలు చేస్తున్నారని మండిపడ్డారు. చెప్పులు, దుస్తులు సరిగా వేసుకోవడానికి రాని వ్యక్తి దేశంలో ప్రధాన విపక్ష పార్టీ లీడర్ అనుకోవడానికి సిగ్గుగా ఉందన్నారు. శనివారం ఎంపీ మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక చేసిందేమీ లేదని విమర్శించారు. కుటుంబ సభ్యుల ఆస్తులు పెంచుకోవడంపైనే రేవంత్‌కు శ్రద్ధ అంటూ వ్యాఖ్యానించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి.. కేసీఆర్ కోవర్ట్ అని ఎంపీ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క సివిల్ సప్లై శాఖలోనే అత్యంత అవినీతి జరుగుతోందని అన్నారు. ఇరిగేషన్ శాఖలో కేసీఆర్ కోవర్ట్‌లనే ఉద్యోగులుగా పెట్టుకున్నారని



మండిపడ్డారు. కాళేశ్వరం కంటే భారీ అవినీతి.. ఉత్తమ్ శాఖలో జరుగు తోందని అన్నారు. కాళేశ్వరం అవినీతిలో కేసీఆర్ కుటుంబాన్ని కాపాడుతోంది రేవంత్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి అంటూ ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు.


# రాజ్యసభకు మంద కృష్ణ మాదిగ!

(మొదటి పేజీ తరువాయి)

ఏ చిన్న అవకాశాన్ని జారవిడుచుకోవడం లేదు. 2028 ఎన్నికల్లో తెలంగాణలో అధికారంలో రావాలన్నదే ఆ పార్టీ లక్ష్యం. అందులో భాగంగా మందకృష్ణ మాదిగ కు బిజెపి కీలక పదవి ఆఫర్ చేసినట్లు ప్రచారం నడుస్తోంది. ఇప్పటికే మంద కృష్ణ మాదిగ బిజెపికి అనుకూలంగా ఉన్నారు. ఎస్సీ రిజర్వేషన్లు చేయడంతో బిజెపి పట్ల సానుకూలంగా ఉన్నారు. ఈ పరిస్థితుల్లో మందకృష్ణ మాదిగకు రాజ్యసభ పదవి ఇచ్చి తెలంగాణలో పార్టీని మరింత బలోపేతం చేసుకోవాలని బిజెపి ఆలోచన చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ముఖ్యంగా ఏపీ నుంచి రాజ్యసభకు మందకృష్ణ మాదిగను ప్రమోట్ చేయనున్నట్లు తెలుస్తోంది. ఇది తెలంగాణలో బిజెపికి.. ఏపీలో కూటమికి రాజకీయ ప్రయోజనం చేకూర్చుతుందని కేంద్ర పెద్దలు ఒక నిర్ణయానికి వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే బీసీ సంఘం నేత ఆర్ కృష్ణయ్య కు రాజ్యసభ పదవి ఇచ్చారు. ఇప్పుడు మందకృష్ణ మాదిగ కు ఇవ్వడం ద్వారా తెలంగాణలో మాదిగ ఓటు బ్యాంకు పై బిజెపి గురిపెట్టినట్లు తెలుస్తోంది.

**సుదీర్ఘ పోరాటం ఫలితం...**

మంద కృష్ణ మాదిగ సుదీర్ఘ పోరాటం ఫలితంగా ఎస్సీ వర్గీకరణ జరిగింది.. దీనిపై బీజేపీ పట్ల సానుకూలంగా ఉన్నారు మందకృష్ణ మాదిగ. మరోవైపు ఏపీ సీఎం చంద్రబాబు విషయంలో కూడా ప్రత్యేక కృతజ్ఞతలతో ఉన్నారు. అయితే ఏపీతో పోల్చుకుంటే తెలంగాణలో మాదిగ సామాజిక వర్గం అధికం. ఎస్సీల్లోనే అధిక భాగం ఆ సామాజిక వర్గానిది. అందుకే బిజెపి పెద్దలు ప్రత్యేకంగా ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది.



ఏపీలో ఖాళీ కాబోయే రాజ్యసభకు మంద కృష్ణ మాదిగకు పంపిస్తారని టాక్ నడుస్తోంది. మొన్నటి వరకు ఏపీ బిజెపి రాజ్యసభ అభ్యర్థిగా తమిళనాడు నేత అన్నామలై పేరు వినిపించింది. అయితే 2028 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని.. మంద కృష్ణ మాదిగ కు ఛాన్స్ ఇస్తారని తెలుస్తోంది.

**భారీ ఉద్యమం దిశగా..**

ఉమ్మడి ఏపీలోనే మందకృష్ణ మాదిగ ఉద్యమ చరిత్ర కలిగిన నేతగా గుర్తింపు పొందారు. 1994లో ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాటం ప్రారంభం అయింది. స్వల్ప కాలంలోనే ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించింది. అయితే సుదీర్ఘకాలం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ద్వారా ఎస్సీ వర్గీకరణ కోసం గట్టి పోరాటం చేశారు మందకృష్ణ మాదిగ. అయితే కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ అన్ని రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ ఉద్యమాలను గౌరవించి అందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మంద కృష్ణ మాదిగ పోరాటాన్ని గుర్తించి ఆయనను అభినందనలు తెలిపారు. ఆత్మీయ ఆలింగణం కూడా చేసుకున్నారు. అయితే ఇప్పుడు కృష్ణ మాదిగకు రాజ్యసభకు ప్రమోట్ చేసి తెలంగాణలో మాదిగ ఓట్లు పై గురి పెట్టింది భారతీయ జనతా పార్టీ. త్వరలో ఏపీ నుంచి భర్తీ అయ్యే రాజ్యసభ సీటును మందకృష్ణ మాదిగకు కేటాయించడం ఖాయంగా తెలుస్తోంది.

**మూడు ఎన్నికల్లో పోటీ..**

ఇంతవరకు మందకృష్ణ మాదిగ చట్టసభలకు ఎన్నిక కాలేదు. 2004 అసెంబ్లీ ఎన్నికల్లో మధిర నియోజకవర్గం నుంచి పోటీ చేసి.. దాదాపు పాతిక వేలకు పైగా ఓట్లు సాధించారు మందకృష్ణ మాదిగ. 2009లో అయితే మరోసారి పోటీ చేసి 20 వేల ఓట్లకు పైగా సాధించారు. 2014 ఎన్నికల్లో మహాజన సోషలిస్ట్ పార్టీని స్థాపించి తెలంగాణలోని వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. దాదాపు 20 వేలకు పైగా ఓట్లు సాధించారు. తెలంగాణలో బలమైన నెట్వర్క్ ఉంది మంద కృష్ణ మాదిగకు. ఏపీలో సైతం మాదిగ సామాజిక వర్గంతో పాటు ఎస్సి ఉపకు లాల్లో మంచి పట్టు ఉంది. అందుకే భారతీయ జనతా పార్టీ ఆయనపై గురిపెట్టినట్లు తెలుస్తోంది. త్వరలో ఆయనకు రాజ్యసభ పదవి ఇచ్చి పార్లమెంటుకు పంపించడం ఖాయంగా సమాచారం. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# సిబ్బంది, ప్రయాణజకులతో మర్యాదగా ఉండాలి

**వేధింపులకు గురిచేయడం సరికాదు**

**ఆర్టీసీ అధికారులకు మంత్రి పొన్నం హితవు**

హైదరాబాద్,మే2: కిందిస్థాయి ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికుల విషయంలో ఆర్టీసీ అధికారులు సానుకూలంగా ఉండాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. సిబ్బందిని వేధింపులకు గురిచేయకుండా ప్రేమతో, సానుకూల దృక్పథంతో పనులు చేయించాలని డివిజన్ స్థాయి అధికారులకు సూచించారు. ఆర్టీసీ ఉన్నతాధికారులతో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జూమ్ సమావేశం నిర్వహించారు. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలకు జరిగిన సమావేశంలో కార్మిక సంఘాలు లేవనెత్తిన అంశాలపై అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఆర్టీసీ అధికారులు కింది స్థాయి డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది పట్ల దురుసుగా కాకుండా ఫ్రెండ్లీగా స్నేహపూర్వకంగా పనులు చేయించుకోవాలని మంత్రి అన్నారు. డిపో మేనేజర్లు, ఆర్టీసీ సిబ్బంది.. ప్రయాణికులతో సత్సంబంధాలు కలిగి ఉండాలన్నారు. మే 17 లోగా డిపోలు, బస్ స్టేషన్లలో కార్మికులకు మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని ఆదేశించారు. టాయిలెట్స్, మంచి నీటి సౌకర్యం, ఎ÷–లాంటేషన్, పరిశుభ్రత పాటించాలన్నారు. 2023 డిసెంబర్ 9 నుంచి ఆర్టీసీలో మహాలక్ష్మి పథకాన్ని అమలులోకి తీసుకొచ్చామని మంత్రి తెలిపారు. ఖమ్మం, మెదక్, రంగారెడ్డి, నారాయణఖేడ్, బాన్సువాడ, ఇల్లందు లాంటి కొన్ని డిపోలు నష్టాల్లో ఎందుకు నడుస్తున్నాయో ఆర్ఎంలు, డిపో మేనేజర్లు సమీక్షించుకోవాలన్నారు. టికెట్‌కు సంబంధించి ఏదైనా ఇబ్బందులు జరిగితే చర్యలు తీసుకోవాలని.. సిబ్బంది గొడవలు పెట్టుకోవడం సరికాదన్నారు. సంస్థలో ఇంటర్నల్ ఎటాక్ అనేది ప్రమాదకరమైన విషయమని అన్నారు. ప్రతి రెండో మంగళవారం ఆర్టీసీ సిబ్బంది సమస్యలు వినడానికి అన్ని డిపోల్లో గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలని.. డిపో మేనేజర్లు, ఇతర సిబ్బంది అందుబాటులో ఉండాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఆర్టీసీ డిపో మేనేజర్లు.. గ్రామ సర్పంచ్ నుంచి మొదలు ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో మంచి ప్రజా సంబంధాలు కొనసాగించాలని సూచించారు. 'ఏదైనా సమస్య మీ స్థాయిలో పరిష్కారం కాకపోతే ఆర్టీసీ ఎండీ స్థాయిలో పరిష్కారం చేద్దాం. సిబ్బంది పట్ల సానుకూలంగా ఉండాలి. మంత్రి నుంచి సిబ్బంది వరకు అందరం కలిసి పని చేద్దాం. ఆర్టీసీ సమ్మెలో కార్మికులు డిమాండ్ చేసిన సమస్యలను పరిష్కారం చేస్తున్నామని.. భవిష్యత్తులో మంచి ఫలితాలను సాధించే దిశగా ముందుకు వెళ్దామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. జూమ్ సమావేశంలోఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఈడీలు, ఆర్ఎంలు, వివిధ విభాగాల హెచ్ఓడీలు, డీఎంలు పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపులో ఇసి మరో కీలక నిర్ణయం

**అదనపు పరిశీలకులను నియిమస్తూ ఆదేశాలు**

కోల్‌కతా,మే2: ఓట్ల లెక్కింపు తేదీ సమీపిస్తున్న వేళ పశ్చిమ బెంగాల్‌లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎన్నికల సంఘం అదనపు పరిశీలకులను మోహరించింది. ఒకటి కంటే ఎక్కువ కౌంటింగ్ హాళ్లు ఉన్న నియోజకవర్గాల్లో మొత్తం 165 మంది ఎన్నికల, 77 మంది పోలీసులను పరిశీలకులుగా నియమించింది. ఓట్ల లెక్కింపు పక్రియ సురక్షితంగా, పారదర్శకంగా సాగేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది. కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో శాంతిభద్రతల ఏర్పాట్లను పోలీసు పరిశీలకులు పర్యవేక్షిస్తారని తెలిపింది. ఈసీఐనెట్ ద్వారా జారీ చేసిన క్యూఆర్ కోడ్ ఆధారిత ఫొటో గుర్తింపు కార్డు కలిగి ఉన్నవారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతించనున్నట్లు పేర్కొంది. దక్షిణ 24 పరగణాల జిల్లాలో రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 15 పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ కొనసాగుతోంది. సాయంత్రం 5 గంటల సమయానికి 86 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. మరోవైపు ఓట్ల లెక్కింపు తర్వాత తమకు భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఇదే జిల్లాలోని ఫల్తాలో వందలాది మంది నిరసన చేపట్టారు. ఈ ప్రాంతంలోని టీఎంసీ కార్యకర్తల నుంచి తమకు ప్రాణ హాని ఉందన్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత తమపై దాడులు చేస్తామని వారు బెదిరించారని ఆరోపించారు. సీఆర్పీఎఫ్ డిప్యూటీ కమాండెంట్ ఆ ప్రాంతాన్ని సందర్శించి.. భద్రతకు భరోసా ఇచ్చారు. స్థానిక తృణమూల్ అభ్యర్థి జహంగీర్ ఖాన్ ఈ ఆరోపణలను ఖండించారు. ఇదంతా భాజపా పనేనని ఆరోపించారు.

# బీమా రంగంలో వందశాతం విదేశీప్రత్యక్ష పెట్టుబడులు

**ఎల్ఐసిలో మాత్రం 20శాతానికే పరిమితం.. చట్టానికి చేసిన మార్పులపై కేంద్రం నోటిఫై**

న్యూఢిల్లీ,మే2 : బీమా రంగంలో ఆటోమేటిక్ రూట్‌లో 100 శాతం ఎఫ్‌డీఐ అంటే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను అనుమతిస్తూ చట్టానికి చేసిన మార్పులను కేంద్రం తాజాగా నోటిఫై చేసింది. ఈ మేరకు ఆర్థిక శాఖ ఒక నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. అయితే, ఎల్‌ఐసీలో మాత్రం ఈ తరహా పెట్టుబడులు 20 శాతానికి పరిమితమని కూడా ఆర్థిక శాఖ తన ప్రకటనలో స్పష్టం చేసింది. దీంతో, విదేశీ పెట్టుబడి దారులు భారతీయ ఇన్సూరెన్స్ కంపెనీల్లో నేరుగా పెట్టుబడి పెట్టేందుకు మార్గం సుగమమైంది. అయితే, ఈ పెట్టుబడులకు ఐఆర్‌డీఏ అనుమతులు అవసరమని కూడా ఆర్థిక శాఖ తన ప్రకటనలో తెలిపింది. బీమా కంపెనీల్లో ఆటోమేటిక్ రూట్‌లో విదేశీ పెట్టుబడులను 74 శాతం నుంచి 100 శాతానికి పెంచుతూ పార్లమెంటు గతేడాది కొత్త బిల్లును ఆమోదించిన విషయం తెలిసిందే. సబ్కా బీమా సబ్కీ రక్షా బిల్లు పేరిట ఇన్సూరెన్స్ చట్టంలో సవరణలకు పార్లమెంటు ఆమోదం తెలిపింది. బిల్లుపై చర్చ సందర్భంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ బిల్లుతో ఇన్సూరెన్స్ రంగంలోకి మరిన్ని పెట్టుబడులు వస్తాయని అన్నారు. దేశ నలుమూలలకూ ఇన్సూరెన్స్ సేవలు విస్తరిస్తాయని చెప్పారు. ఇప్పటికే విదేశీ పెట్టుబడులకు మార్గాలు ఉన్నప్పటికీ చేయాల్సింది ఇంకా ఎంతో ఉందని కూడా ఆర్థిక మంత్రి అభిప్రాయపడ్డారు. వివిధ కారణాలతో భారత్‌లో భాగస్వామ్య కంపెనీలు లభించక మిన్నకుండి పోయిన విదేశీ కంపెనీలు దేశంలోకి వస్తాయని చెప్పారు. ఇది అంతిమంగా వినియోగదారులకు లాభం చేకూరుస్తుందని మంత్రి అన్నారు. ఈ రంగంలో పోటీ పెరిగి యూజర్లకు ఇన్సూరెన్స్ ప్రీమియంల భారం తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# సిరిసిల్ల వాసుల మృతిపై కెటిఆర్ సంతాపం

**ఉస్మానియా మార్చురీ వద్ద మృతులకు నివాళి**

హైదరాబాద్,మే2: శంషాబాద్ వద్ద ఓఆర్ఆర్‌పై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఆరుగురు సిరిసిల్ల వాసుల పార్థివ దేహాలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాళులర్పించారు. ఉస్మానియా జనరల్ హాస్పిటల్ మార్చురీ వద్ద ఆయన నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సర్దార్‌నగర్‌కు చెందిన బొల్లి శివకుమార్ (40), బొల్లి లాస్య (35) దంపతులకు కూతురు రిషిక (8) ఉన్నారు. వీరు హైదరాబాద్ సనత్‌నగర్‌లో నివాసం ఉంటున్నారు. శివకుమార్ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తుండగా, లాస్య సివిల్‌సప్లై శాఖలో ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తున్నారు. వేసవి సెలవులు కావడంతో సిరిసిల్లలో ఉంటున్న శివకుమార్ సోదరి కోడం తేజశ్రీ (శ్వేత) (36), భర్త శ్రీనివాస్ (41), పిల్లలు కృష్ణచంద్ర (14), మాధవ్ (11)తో కలిసి గురువారం హైదరాబాద్‌కు వెళ్లారు. శుక్రవారం రెండు కుటుంబాలు యాదగిరిగుట్ట, స్వర్ణగిరిలో దైవదర్శనానికి వెళ్లాయి. తిరుగు ప్రయాణంలో సాయంత్రం 4 గంటల ప్రాంతంలో శంషాబాద్ ఓఆర్ఆర్‌పై 16వ ఎగ్జిట్ వద్ద ఆగి ఉన్న లారీని వీరు ప్రయాణిస్తున్న కారు అతివేగంగా ఢీకొన్నది. దీంతో కారు లారీలో ఇరుక్కొని నుజ్జునుజ్జయింది. అక్కడికక్కడే ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. కారులో నుంచి మృతదేహాలను అతికష్టం మీద వెలికితీశారు. ప్రమాదంలో శివకుమార్, లాస్య, శ్రీనివాస్, చిన్నారులు రిషిక, కృష్ణచంద్ర, మాధవ్ మృత్యువాతపడ్డారు. కోడం తేజశ్రీ(శ్వేత) చావు బతుకుల్లో ఉండగా హైదరాబాద్ ఉస్మానియా దవాఖానకు తరలించారు. అనంతరం కిమ్స్‌కు తరలించారు. మృతుల్లో ముగ్గురు చిన్నారులు ఉన్నారు. సిరిసిల్లకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు బొల్లి రామ్మోహన్ సోదరుడు బొల్లి రాజు కొడుకు, కోడలు, అల్లుడి కుటుంబాలు మృత్యువాతపడటంతో తీవ్ర విషాదం నెలకొన్నది. విషయం తెలుసుకున్న శంషాబాద్ డీసీపీ యోగేశ్‌గౌతం ఘటనాస్థలానికి చేరుకున్నారు. డ్రైవింగ్ చేస్తున్న వ్యక్తి అలసిపోయి రెప్పవాల్చడంతో వేగంగా వెళ్లి కారు ఆగి ఉన్న లారీని ఢీకొట్టి ఉంటుందని డీసీపీ వెల్లడించారు. దర్యాప్తులో ప్రమాదానికి గల కారణాలు తెలుస్తాయని చెప్పారు.

# సర్వోదయ తెలంగాణ కోసం పాంచజన్యం పూరించాం

దూసుకు పోతామని అన్నారు. సర్వోదయ తెలంగాణ లక్ష్యంగా పోరాటం చేస్తామని అన్నారు. ఎంత పెద్ద ఆరోగ్య సమస్య వచ్చినా.. పేదలకు ఉచితంగా వైద్యం అందిస్తామన్నారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో కవిత మాట్లాడారు. పేదలకు నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం అందాలన్నదే తమ లక్ష్యం అన్నారు. ధాన్యం కొనుగోళ్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు రోజులతరబడి పడిగాపులు కాస్తున్నారు. ధాన్యం కుప్పల పైనే ప్రాణాలు విడుస్తున్నారు.ప్రభుత్వాలు ఇస్తున్న హామీల వల్ల ఉపాధి అంటే హాస్యాస్పదమైంది. మేం చెప్పే ఉపాధి కల్పన అంటే.. ప్రభుత్వ ఉద్యోగాలు మాత్రమే కాదు. యువత, మహిళలు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి. యువత, మహిళలను వ్యాపారులుగా తీర్చిదిద్దే ప్రణాళికలు రూపొందిస్తున్నాం. రూ.2 లక్షల నుంచి రూ.20 కోట్ల వరకు రుణాలు ఇచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. ప్రభుత్వాలు భర్తీ చేయని బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తాం అని కవిత పేర్కొన్నారు. తెలంగాణలో కొత్త రాజకీయ శక్తిగా వస్తామని చెప్పాం.. వచ్చామని టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. . అన్ని అడ్డంకులను అధిగమించి తెలంగాణ రక్షణ సేన పేరుతో రాజకీయ వేదికను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 20 ఏళ్లుగా కొనసాగుతున్న తెలంగాణ జాగృతి స్వచ్ఛంద సంస్థ అలాగే కొనసాగుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల సమస్యలపై తెలంగాణ రక్షణ సేన పోరాటం చేస్తుందని, సర్వోదయ తెలంగాణ లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు. పాంచజన్యం పేరుతో ఐదు ప్రాధాన్య అంశాలను తీసుకున్నట్లు కవిత తెలిపారు. ఇప్పుడు ప్రతిపక్షంగా ఉన్నా, భవిష్యత్తులో అధికారంలోకి వచ్చినా ప్రధాన ఫోకస్‌గా ఉంటాయని చెప్పారు. ప్రజల ఆదాయంలో 60 శాతం విద్య, వైద్యం కోసమే ఖర్చవుతోందని.. దీని వల్ల సేవింగ్స్ సాధ్యం కావడం లేదని తెలిపారు. ప్రభుత్వం ఉచిత విద్య ఇస్తున్నా 75 శాతం మంది ప్రైవేటు సంస్థల్లో చదువుతున్నారని, వారందరికీ కూడా ఉచిత విద్య అందించేందుకు అన్ని లెక్కలు వేసినట్లు తెలిపారు. వైద్యం విషయంలో క్యాన్సర్ వంటి వ్యాధులతో చికిత్సకు డబ్బుల్లేక చనిపోతున్న పరిస్థితి ఉందని కవిత అన్నారు. తెలంగాణ రక్షణ సేన ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్ని లక్షలు ఖర్చైనా ప్రజల వైద్యం కోసం తెలంగాణ రక్షణ సేన ప్రభుత్వం వెనుకడుగు వేయదని హామీ ఇచ్చారు. రైతన్నలకు ఆత్మగౌరవం కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని కవిత అన్నారు. ప్రస్తుతం కల్లాల దగ్గరే వడ్లు పడి ఉండటం, కొనుగోలు కేంద్రాలు తెరవాలని ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఉందని విమర్శించారు. రైస్ ఎగుమతి చేసే అవకాశాలున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఓ రైతు మక్కల కొనుగోలు కేంద్రంలోనే మరణించిన సంఘటనను ప్రస్తావించిన కవిత.. రైతు ప్రాణానికి విలువ లేకపోవడం బాధాకరమన్నారు. రైతన్నలకు మేలు చేసే విషయంలో తాము చాలా సీరియస్‌గా పనిచేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఉపాధి అంటే ఒక జోక్‌గా మారిందని.. యువత అవసరాలను ప్రభుత్వం అర్థం చేసుకోవడం లేదని కవిత విమర్శించారు. 18–25 ఏళ్ల జెన్ జీ యువతను నమ్ముతున్నట్లు చెప్పారు. మంచి ఆలోచనలతో వచ్చే 25–45 ఏళ్ల వారికి రూ.2 లక్షల నుంచి రూ.20 కోట్ల వరకు రుణాలు ఇచ్చి ఉపాధి కల్పిస్తామని ప్రకటించారు. యువత ఉద్యోగాలు వెతకకుండా ఉద్యోగాలు ఇచ్చేలా తయారవ్వాలని.. గూగుల్, వాట్సాప్ లాంటి సంస్థలు తెలంగాణ నుంచి రావాలని ఆకాంక్షించారు. సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక శాఖ ఏర్పాటు చేసి వారి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. 65 ఏళ్లు దాటి రిటైర్డ్ అయిన ఐఏఎస్, ఐపీఎస్‌లకు కూడా బ్యాంకులు రుణాలు ఇవ్వటం లేదన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. అగ్రవర్ణాల్లోని పేదలు, దివ్యాంగులు, మాజీ మావోయిస్టులు, మాజీ సైనికులు, అందరికీ ఇళ్లు కట్టించడం సామాజిక న్యాయమేనని కవిత వివరించారు. అమ్మలా పాలన చేస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, తమ పాలన అలాంటిదే అని కవిత పేర్కొన్నారు. ఇకపోతే తండ్రిగా కెసిఆర్‌ను విమర్శించలేదని, బిఆర్ఎస్ అధ్యక్షుడిపైనే విమర్శలు చేశామన్నారు. తాతు తలపెట్టిన ఐదు అంశాలపై పెద్ద కసరత్తు చేశామని, తమవద్ద ప్రణాళిక ఉందని అన్నారు.

# కూకట్‌పల్లిలో విషాద ఘటన

**నవదంపతుల ఆత్మహత్య**

హైదరాబాద్: హైదరాబాద్ కూకట్ పల్లిలో విషాదం చోటుచేసుకుంది. కార్తీక్(28), మంజుల(27) అనే నవదంపతులు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. కార్తీక్ ఉరివేసుకోగా భార్య మంజుల పాయిజన్ తీసుకొన్నట్లు సమాచారం. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించారు. మార్చి 8న పెళ్లి జరగగా రెండు నెలలైనా గడవకముందే ఆత్మహత్యకు పాల్పడడంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. నవదంపతుల మృతితో ఇరు కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. కార్తీక్ మార్కెటింగ్ లో పనిచేస్తున్నట్లు గుర్తించారు. మంజుల హౌస్ వైఫ్. మృతుడు సోదరుడు మాట్లాడుతూ.. ఇద్దరు సూసైడ్ చేసుకోవడం మమ్మల్ని కలిచి వేసింది.. మేము షాక్ లో ఉన్నామని తెలిపారు. కార్తీక్ మంజుల సూసైడ్ ఎందుకు చేసుకున్నారో తెలియదు. కార్తీక్ ఎంత ఫోన్ చేసిన ఫోన్ లిఫ్ట్ చేయలేదన్నారు. తనకు అరగంట క్రితం పోలీసు నుండి మా సోదరుడు సూసైడ్ చేసుకున్నాడని కాల్స్ వచ్చినట్లు తెలిపాడు. దీంతో ఇంటికి చేరుకుని వెంటనే ప్రైవేట్ హాస్పిటల్ షిఫ్ట్ చేశాం.. బెడ్ రూంలో కార్తిక్ హ్యాంగ్ చేసుకున్నాడు.. మంజుల పాయిజన్ తీసుకుందని తెలిపాడు. కార్తీక్ మంజుల ఇద్దరు మంచిగా ఉండేవారన్నారు. నిన్న సాయంత్రం వారి ఇద్దరితో మాట్లాడాను వారు మంచిగా మాట్లాడారని చెప్పారు. ఎందుకు సుసైడ్ నిర్ణయం తీసుకున్నారో మాకు తెలియదన్నారు. కారణం ఏంటో అసలు తెలియదు.. పోలీసులు ఇన్వెస్టిగేషన్లో తెలుస్తుందని చెప్పుకొచ్చారు. కూకట్‌పల్లి సీఐ శోభన్ మాట్లాడుతూ.. మధ్యాహ్నం 12 గంటలకు సమాచారం అందింది.. ప్రైవేట్ హాస్పిటల్ వారు మాకు కాల్ చేసి ఇద్దరు సూసైడ్ చేసుకున్న కేస్ వచ్చిందని తెలిపారు. దీంతో మా టీమ్ తో ఆసుపత్రికి చేరుకున్నామన్నారు. ఇద్దరు నవ దంపతులు మృతి చెందారు.. కార్తీక్ బెడ్ రూమ్ లో హ్యాంగ్ చేసుకున్నాడు మంజుల పాయిజన్ తీసుకున్నట్లు ఉందని తెలిపారు. మంజుల తల్లి ఫిర్యాదు మేరకు అనుమానాదస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఇద్దరు నవ దంపతులు ఎందుకు సూసైడ్ చేసుకున్నారో కారణాలు తెలియరాలేదని అన్నారు

క్రైమ్ మిర్రర్

ఎడిటోరియల్

ఆదివారం
3-5-2026



## ఎడిటోరియల్




# అప్పులు తీర్చడమెలా.. అన్న ఆలోచనేదీ?

అప్పులు తీర్చడమెలా..రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడమెలా .. అన్న ఆలోచన ప్రభుత్వాలు చేయడం లేదు. కెసిఆర్ చేసిన అప్పుల గురించి ప్రశ్నించినప్పుడు ఆస్తులు సృష్టిస్తున్నామని అనేవారు. ఎపిలో చంద్రబాబుది కూడా అదే పాలసీ. కెసిఆర్ అప్పులు చేసి దివాళా తీసాడని ఆరోపించి, అధికారం చేపట్టిన రేవంత్ రెడ్డి అంతకు మించిన అప్పులు చేస్తున్నారు. చంద్రబాబు కూడా అదే కోవలో ఉన్నారు. జీతాలు, భత్యాలకు డబ్బులు లేవు. ఉచిత పథకాలకు మాత్రం చేతికి ఎముక లేదన్నంతగా దోచిపెడు తున్నారు. ఈ లెక్కన మరో వదందేళ్లయినా అప్పులు తేరవు. వీరు సృష్టించిన ఆస్తులు అప్పులు తీర్చలేవు. ఉన్న భూములను తెగనమ్మేస్తున్నారు. ప్రధానంగా ఖర్చులు తగ్గించుకుని అప్పులు లేకుండా చేసుకునే ప్రణాళికలు రచించాలి. అప్పులు తీర్చడం ప్రథమ కర్తవ్యం కావాలి. ఇందుకోసం కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రజలు అధికారం అప్పగించింది అప్పులు చేయడానికి కాదని గుర్తించాలి. పాలన పేరుతో రాష్ట్రాలను దివాళా తీయించే అధికారం రేవంత్‌కి, చంద్రబాబుకు లేదు. అలాగే దేశాన్ని అప్పుల ఊబిలోకి నెట్టే ప్రయత్నాలను మోడీ కూడా సమర్థించరాదు. 2047 నాటి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిర్మించటం విజన్ డాక్యుమెంట్ లక్ష్యం కనుక, మనం వ్యవసాయరంగంలో అగ్రభాగాన ఉన్నాం కనుక వ్యవసాయోత్పత్తులు, అనుబంధ రంగాలను బలోపేతం చేసుకుంటూ పోతే, ఆర్థికంగా ఎదగడానికి నిచ్చెనగా మారగలదు. దీనికోసం ప్రధానంగా సేవలు, పారిశ్రామిక రంగంపై దృష్టి కేంద్రీకరించాలి. మద్దతుగా వ్యవసాయరంగాన్ని ఆధునీకరించాలి. రైతులు పండించిన ధాన్యాన్ని సక్రమంగా కొనడం లేదు. దానిని ప్రజలకు చేరవేయడం లేదు. గతంలో లాగా చెట్టుపేరు చెప్పి కాయలు అమ్ముకునే దుస్థితి రాకుండా చూసుకోవాలి. ఉచిత పథకాలు రాష్ట్రాల, దేశ ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేస్తున్నా.. అధికారంలో ఉన్నవారు పట్టించుకోక పోవడం వల్లనే రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకు పోయాయి. నెలనెలా వడ్డీలకే వేలకోట్లు తగలేయడం వల్ల ఒక్క అభివృద్ధి పని జరగడం లేదు. రాష్ట్రాలు ఆర్థికంగా దివాళా తీస్తున్నా, జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉన్నా కేంద్రం పట్టించుకోవడం లేదు. తెలంగాణలో ఇప్పుడు జీతాలు కూడా అప్పులు చేసి ఇవ్వాల్సి వస్తోంది. విపక్షంలో ఉన్నవారు మరిన్ని ఉచిత పథకాల గురించి డిమాండ్ చేస్తున్నారు. ఈ పథకాలు కొంప ముంచుతున్నా ,రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. అభివృద్ధిని పక్కనపెట్టి ఎన్నికల్లో ప్రయోజనం పొందడానికే ఉచితాల మీద ఉచితాలు ప్రకటిస్తున్నారు. వీటివలన పేదలకు చెప్పుకోదగిన శాశ్వత ప్రయోజనం దక్కడం లేదు. ప్రభుత్వాలు ఆర్థికంగా దివాలా తీస్తున్నాయి. ఖర్చులు తగ్గించుకోవడం కోసం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిలకు ముందు పెన్షన్లు రద్దు చేయాలి. రాజకీయ ప్రాపకం కోసం అందరికీ కేబినేట్ హోదాతో సలహాదారులను నియించుకోవడం పక్కన పెట్టాలి. అలాగే వీరి జీతభత్యాలను కూడా కనీసానికి తగ్గించాలి. లక్షల కోట్లు అప్పులు తెచ్చి, వడ్డీలు కట్టలేక, ఉద్యోగుల జీతాలు కూడా భారమై ప్రభుత్వాలు నవ్వుల పాలవుతున్న వేళ, సలహాదారులకు లక్షల్లో జీతాలు తగలేయడం సరికాదు. ఇందుకోసం ఉన్న భూములను తెగనమ్మడం, లిక్కర్ ధరలు పెంచడం, భూముల రిజస్ట్రేషన్ ధరలు పెంచడం, పరోక్షంగా పన్నులు బాదడం వంటి చర్యలకు ఒడిగడుతున్నారు. ఉచిత రేషన్, ఉచిత గ్యాస్, ఉచిత ఇల్లు, ఉచిత బియ్యం, ఉచితంగా పెన్షన్ వంటివన్నీ ఖజానాను దివాళా తీయిస్తున్నాయి. ఇందులో అసలు లబ్దిదారుల కన్నా అనర్హులే ఎక్కువ మంది ఉన్నారు. సంక్షేమం అవసరమే కానీ మోతాదు మించకుండా చూసుకోవడం కూడా ముఖ్యమే. తాజాగా తెలంగాణలో మరో ఇద్దరు సలహాదారులను నియమించారు. ఇప్పటికే ఉన్నవారికి తోడు మరో ఇద్దరికి పునరావసం కల్పించాల్సిన అసవరం ఏమొచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ రెండున్నరేండ్లలో 14మంది సలహాదారులుగా నియమితులయ్యారంటే..వారు ఏంచేస్తారని జనం ప్రశ్నించాలి. వీరంతా క్యాబినెట్ హోదా ఉన్నవారే కావడంతో జీతాలు, భత్యాలు సరేసరి. ప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రుల సంఖ్యకు దాదాపు సమానంగా సలహాదారులు ఉన్నారు. వీరంతా లక్షలకు లక్షల జీతాలు, భత్యాలూ అందుకుంటున్నారు. సలహాదారులు రాష్ట్ర ఖజానాకు తీవ్ర ఆర్థికనష్టం కలిగిస్తున్నారని ఎన్నికల ముందు చెప్పిన రేవంత్.. ఇప్పుడు మళ్లీ పలువురిని సలహాదారులుగా నియమించారు. అప్పులు తెచ్చి మరీ సలహాదారులకు జీతభత్యాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. అసలు ఇంతమంది సలహా దారులను ఎందుకు నియమిస్తున్నారు. వారు ఏం చేస్తున్నారనేది ఎవరికీ అంతుచిక్కడం లేదు. ఉద్యోగ విరమణ పొందిన అధికారులకు పోస్టులు సృష్టించిమరీ ఎందుకు నియమిస్తున్నారన్నది అర్థం కాదు. కెసిఆర్ చేసిన పనినే రేవంత్ కూడా చేస్తున్నారు. సూర్యదేవర ప్రసన్నకుమార్‌ను ఆగమేఘాల పై ఢిల్లీ నుంచి తీసుకొచ్చి బాధ్యతలు అప్పజెప్పారు. తాజాగా విహెచ్‌ను, రిటైర్డ్ డిజిపి శివప్రసాద్ రెడ్డిని సలహాదారులుగా నియమించారు. సలహాదారుల పోస్టులను కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ పునరావాసం కోసం వాడుకొంటు న్నది. సీఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. తర్వాత మూడు రోజులకే ఏడుగురు సలహాదారు లను తొలగించారు. 'రాష్ట్ర ఖజానాకు తీవ్ర ఆర్థికనష్టం కలిగించడంలో సలహాదారుల పాత్ర ఉన్నదని ఆనాడు చెప్పారు.

---

**మానవ నాగరికత అనేది వెయ్యి సంవత్సరాల కష్టాలు, త్యాగాలు, సంస్కృతి మరియు అచంచలమైన నైతిక విలువల అపురూప సమ్మేళనంతో రూపొందిన ఒక అద్భుత నిర్మాణం. అయితే, నేడు మనం జీవిస్తున్న కాలంలో మన చుట్టూ ఉన్న దృశ్యాలను చూస్తుంటే, ఒక ఆలోచనాపరుడి మనసులో సహజంగానే ఒక భయంకరమైన ప్రశ్న మెదులుతుంది.**

# మేల్కో సమాజమా!

## ఒక నవశకానికి నాంది పలకాలి

ఈ గొప్ప నాగరికత మనం ఏ దిశగా తీసుకువెళు తున్నాం? వ్యవస్థలోని కుళ్ళిన భాగాలు, నమ్మకద్రోహం అనే మహమ్మారి, మోసపూరిత ధోరణులు, మరియు కులమత వైషమ్యాల విషవృక్షం ఇవన్నీ నేటి సమాజ ముఖచిత్రంపై వేసిన ముడతలు.ఒక సమాజం నైతికంగా మేల్కొనకపోతే, ఎంత ఆర్థికంగా అభివృద్ధి చెందినా, ఆ అభివృద్ధి కేవలం బాహ్య శోభ మాత్రమే. లోపల అది ప్రాణం లేని శవంలా నిలబడుతుంది. ఈ వాస్తవాన్ని మనం అంగీకరించక తప్పదు.

నేటి సమాజంలో అత్యంత ప్రమాదకరమైన లక్షణం ఏమిటంటే, అవినీతి అనేది కేవలం రాజకీయ నాయకులకో పరిమితం కాలేదు. అది గాలిలా, నీరులా సమాజంలోని అన్ని పొరలలోకి ఇంకిపోయింది. ఒకప్పుడు అవినీతిని పాపంగా భావించే సమాజం, నేడు దానిని ఒక అవసరమైన సౌకర్యం గా స్వీకరిస్తోంది. అబద్ధాలు చెప్పడం, బంధుప్రీతిని సమర్థించుకోవడం ఇవన్నీ నేడు ప్రాక్టికల్ లైఫ్ స్కిల్స్ గా ప్రచారం చేయబడుతున్నాయి.దీని వల్ల కలిగే దుష్పరిణామం ఏమిటంటే, పిల్లలు తమ తల్లిదండ్రులను చూసి నేర్చుకుంటున్న పాఠం ఒక్కటే.నీతిగా బ్రతకడం అంటే ఓడిపోవడం, అవినీతి చేయడం అంటే గెలవడం. ఇది ఒక తరం నుండి మరో తరానికి బదిలీ అవుతున్న అత్యంత ప్రమాదకరమైన వారసత్వం. ఈ వ్యవస్థను మనం మార్చకపోతే, భవిష్యత్తులో మనం ఒక సమాజాన్ని కాకుండా, వ్యక్తుల స్వార్థాల సముదాయాన్ని మాత్రమే మిగిల్చుకుంటాం.సంబంధాలు, వ్యాపారాలు, చివరకు ప్రాణ స్నేహాలు కూడా నేడు విశ్వాస రాహిత్యంతో కునారిల్లుతున్నాయి. ఒక వ్యక్తి మరొక వ్యక్తిని నమ్మడానికి భయపడే స్థాయికి మనం చేరుకున్నాం. డిజిటల్ యుగంలో సైబర్ మోసాలు, ఆన్‌లైన్ దగాలు సామాన్యుడిని నిద్రపోనివ్వడం లేదు. ఇరుగు పొరుగు వారు పరాయి వారుగా మారుతున్నారు. నీవు ఎవరినీ నమ్మకు, అప్పుడే సురక్షితంగా ఉంటావు అనే భావన ప్రతి ఇంట్లో, ప్రతి మనసులో బలంగా నాటుకుపోయింది.ఒక సమాజంలో విశ్వాసం లేకపోతే, అక్కడ సహకారం ఉండదు. సహకారం లేని చోట అభివృద్ధి కుంటుపడుతుంది. మనం ఒకరిని నమ్మని స్థితిలో, కలిసికట్టుగా అద్భుతాలను సృష్టించడం అసాధ్యం. ఈ విశ్వాసం అడుగంటిన సమాజంలో జీవించడం అంటే, ప్రతి అడుగు మైన్‌ఫీల్డ్‌లో వేయడం లాంటిదే.

జాతీయ నేర నమోదు విభాగం గణాంకాల ప్రకారం, గత దశాబ్దంలో మోసాలు, నమ్మకద్రోహం సంబంధిత కేసులు దాదాపు 60% పైగా పెరిగాయి. ముఖ్యంగా సైబర్ క్రైమ్ కేసులు 2022-2025 మధ్య కాలంలో మూడు రెట్లు పెరిగాయి. కులపరమైన ఘర్షణలు, మతపరమైన ఉద్రిక్తతలు ఇప్పటికీ వెయ్యికి పైగా అధికారికంగా నమోదవుతున్నాయి. అయితే, నమోదు కాని కేసులు, పోలీసు స్టేషన్లకు చేరని అవమానాలు ఇంకెన్నో ఉంటాయి. ఇవి కేవలం సంఖ్యలు కావు. మన సామాజిక ఆరోగ్యానికి వస్తున్న ప్రమాద సంకేతాలు. వ్యవస్థలో న్యాయం జరగడం ఆలస్యమైతే, ప్రజలు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడం ప్రారంభిస్తారు. అది నాగరికతకు పతనం ప్రారంభం.కంటికి కన్ను అనే పాతకాలపు పద్ధతి నేడు సోషల్ మీడియా వేదికగా పునరుద్ధరించబడింది. ఒకరు చిన్న తప్పు చేస్తే, దానిని పెద్ద నేరంగా చిత్రీకరించి, వారిని అంతం చేయాలనేంత ద్వేషంతో ప్రతీకారం తీర్చుకోవడం సర్వసాధారణమైంది. ఈ ప్రతీకారతృష్ణ వ్యక్తుల స్థాయి నుండి కమ్యూనిటీల స్థాయికి, అక్కడి నుండి రాజకీయ పార్టీల స్థాయికి విస్తరించింది. న్యాయ వ్యవస్థపై, పోలీసు వ్యవస్థపై నమ్మకం సన్నగిల్లడం వల్ల, నేనే న్యాయమూర్తిని, నేనే శిక్షకుడిని అనే అహంకారం పెరిగిపోతోంది. ఇది సమాజంలో నిరంతర అశాంతికి దారితీస్తోంది.స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచినా, మనం ఇంకా కులాల గోడల వెనుక, మతాల కంచెల మధ్యే బందీలుగా ఉన్నాం. అంబేద్కర్, గాంధీ కలలు కన్న సమతా సమాజం, నేటి రాజకీయ నేతల స్వార్థపూరిత సమీకరణాల వల్ల ముక్కలైంది. ఓట్ల కోసం కులతత్వాన్ని, అధికారం కోసం మత విద్వేషాన్ని ఆయుధాలుగా వాడుతున్న నేటి నాయకత్వం, భవిష్యత్తు తరాలకు మనం ఎలాంటి దేశాన్ని ఇస్తున్నామో ఒక్క క్షణం ఆలోచించాలి. యువతలో ఉన్న సృజనాత్మకత, శక్తి సామర్థ్యాలు కులపోరాటాల్లో వృథా అయిపోతున్నాయి. ఇది మన సమాజపు అతి పెద్ద వైఫల్యం.చీకటిని చూసి భయపడటం కంటే, ఒక దీపం వెలిగించడం మిన్న. మనం ఈ దిశగా అడుగులు వేయాలి. పాఠ్యపుస్తకాలలో కేవలం గణితం, విజ్ఞాన శాస్త్రం మాత్రమే కాకుండా, ఎంపథీ (సహానుభూతి), పౌర బాధ్యత, మరియు నైతిక విలువలను బోధించాలి. వార్తలు సమాచారాన్ని అందించాలి, విద్వేషాన్ని పండించకూడదు. బాధ్యతాయుతమైన జర్నలిజం సమాజపు వెన్నెముక. 18-35 ఏళ్ల యువత కుల, మత సంకుచిత వలయాల నుండి బయటకు వచ్చి, భారతీయత అనే ఉమ్మడి గుర్తింపుతో ఆలోచించడం మొదలుపెట్టాలి. చట్టం వేగంగా, నిష్పక్షపాతంగా అమలు జరగాలి. నేరస్థుడికి భయం, బాధితుడికి ధైర్యం కల్పించే వ్యవస్థే అసలైన ప్రజాస్వామ్యం. నాయకులు మారుతారని వేచి చూడటం మానేసి, ప్రజలే తమ పరిసరాల్లో మార్పు కోసం ప్రయత్నించాలి. చిన్న చిన్న నిజాయితీలు గొప్ప ఫలితాలను ఇస్తాయి.నేటి సమాజంలో నిజంగానే చీకటి కమ్ముకుంటోంది, కానీ ఈ చీకటి శాశ్వతం కాదు. చరిత్ర సాక్షిగా, అనేకసార్లు సమాజాలు అంతకన్నా తీవ్రమైన సంక్షోభాల నుండి బయటపడ్డాయి. ఆ మార్పుకు అవసరమైన శక్తి మనలోనే ఉంది. ప్రతి ఒక్కరూ ఒక అడుగు ముందుకేస్తే అది ఒక ఉద్యమం అవుతుంది. మన పిల్లలకు మనం ఇచ్చే అత్యుత్తమ వారసత్వం ఆస్తులు కావు; వారు గౌరవంగా, నిర్భయంగా, నైతికతతో జీవించగలిగే ఒక ఉత్తమ సమాజమే.ఆ సమాజాన్ని నిర్మించడానికి, ఇప్పుడే మనలో మార్పును మొదలుపెడదాం. ఎందుకంటే, మనమే ఆ మార్పుకు కర్తలం, మనమే ఆ భవిష్యత్తుకు నిర్మాణం!





డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

---

# నాన్న ఒక బంధం కాదు...ఒక ధైర్యం

## మౌనంగా నిలిచే మహా శక్తి, తండ్రి ప్రేమ, త్యాగం, జీవన మార్గదర్శనం

క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి జీవితంలో మనం ఎదుర్కొనే ప్రతి సవాల్ వెనుక ఒక అజ్ఞాత శక్తి నిలబడి ఉంటుంది. ఆ శక్తి పేరు "నాన్న". ఈ పదం కేవలం ఒక బంధాన్ని సూచించదు... అది మనకు అండగా నిలిచే ధైర్యం, కష్టాల్లో నిలబెట్టే బలం, నడిచే దారిలో వెలుగునిచ్చే దీపం. తండ్రి ప్రేమ ఎప్పుడూ గట్టిగా వినిపించదు... కానీ అది ఎప్పుడూ మన వెంటనే ఉంటుంది. తల్లి ప్రేమను మనం మాటల్లో, ఆలింగనాల్లో చూస్తే, తండ్రి ప్రేమను ఆయన బాధ్యతల్లో, త్యాగాల్లో చూస్తాం. పిల్లల భవిష్యత్తు కోసం తన కోరికలను, తన సుఖాలను త్యాగం చేయడం తండ్రి సహజ స్వభావం. ఉదయం నుండి రాత్రి వరకు కష్టపడుతూ, కుటుంబం కోసం శ్రమించే ప్రతి తండ్రి ఒక యోధుడే. తన అలసటను, తన బాధలను ఎప్పుడూ బయట పెట్టకుండా, పిల్లల ముందుకు చిరునవ్వుతో నిలబడే వ్యక్తి నాన్న. కుటుంబం సంతోషంగా ఉంటే చాలు అనే త్యాగభావం ఆయన జీవిత సూత్రం. తండ్రి పాత్ర కేవలం సంపాదనలోనే కాదు... పిల్లల వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడంలో కూడా అతిపెద్దది. జీవితంలో ఎలా నిలబడాలో, ఎలా నిర్ణయాలు తీసుకోవాలో, ఎలా బాధ్యతగా ఉండాలో నేర్పించే మొదటి గురువు నాన్నే. మాటలతో కాకుండా, తన జీవన విధానంతోనే పిల్లలకు పాఠాలు చెబుతాడు. పిల్లలు చిన్నప్పుడు నాన్న కఠినంగా అనిపిస్తాడు. ఆయన మందలింపులు, నియమాలు కొన్నిసార్లు కఠినంగా అనిపించవచ్చు. కానీ కాలం గడిచేకొద్దీ, ఆ కఠినత వెనుక దాగి ఉన్న ప్రేమ, బాధ్యత, జాగ్రత్తలు అర్థమవుతాయి. నిజానికి, నాన్న కఠినతే పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది. సమాజం వేగంగా మారుతున్న ఈ రోజుల్లో తండ్రి బాధ్యత మరింత పెరిగింది. పిల్లలకు మంచి విద్యతో పాటు మంచి విలువలు, నైతికత, మనసు బలాన్ని అందించడం ఆయన ప్రధాన కర్తవ్యంగా మారింది. డిజిటల్ యుగంలో పిల్లలను సరైన దారిలో నడిపించడం ఒక పెద్ద సవాల్... కానీ ఆ బాధ్యతను నాన్న సమర్థంగా నిర్వహిస్తాడు. చాలాసార్లు మనం తండ్రి ప్రేమను అర్థం చేసుకోవడంలో ఆలస్యం చేస్తాం. ఆయన మన కోసం చేసిన త్యాగాలు, మన మీద పెట్టుకున్న ఆశలు, మన విజయాల్లో ఆయన గర్వం -- ఇవన్నీ మనం పెద్దవాళ్లు అయిన తర్వాతే పూర్తిగా అర్థమవుతాయి. అప్పటికి ఆయన కష్టాల విలువ మనసుకు తాకుతుంది. ఇప్పటికైనా, మనం మన తండ్రితో గడిపే ప్రతి క్షణాన్ని విలువైనదిగా మార్చుకోవాలి. ఆయనతో మాట్లాడాలి, ఆయనకు కృతజ్ఞతలు చెప్పాలి, ఆయన ప్రేమను గుర్తించి గౌరవించాలి. ఎందుకంటే, ప్రతి ఒక్కరికీ ఆ అదృష్టం ఉండదు.



**- తులసి నగేష్, క్రైమ్ మిర్రర్**

---



# పైలట్లకు విశ్రాంతిపై నిబంధనలు బేఖాతరు

### ఎయిర్‌లైన్ పైలట్స్ అసోసియేషన్ ఆందోళన

న్యూఢిల్లీ: పైలట్లకు తప్పనిసరిగా విశ్రాంతి కల్పించేందుకు రూపొందించిన ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్స్ నిబంధనలు అమల్లోకి రాకపోవడంపై ఎయిర్‌లైన్ పైలట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆందోళన వ్యక్తంచేసింది. విమాన ప్రయాణంలో పైలట్లు అనారోగ్యానికి గురవడం, మరణించడం వంటి విషయాలపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్‌కు లేఖ రాసింది. ఇటీవల విధుల్లో ఉండగానే పలువురు పైలట్లు ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో విమాన భద్రత, నియంత్రణ, విమాన సిబ్బంది శ్రేయస్సు వంటి విషయాల్లో ఆందోళన వ్యక్తంచేసింది. గతంలో పలు విజ్ఞప్తులు చేసినప్పటికీ.. పైలట్లకు తప్పనిసరిగా విశ్రాంతి కల్పించే నిబంధనలను నిరంతరం వాయిదా వేయడం వల్లే ఈ సమస్యలు తలెత్తుతున్నాయని పైలట్స్ అసోసియేషన్ పేర్కొంది. విమానయాన సంస్థలకు నిరంతరం మినహాయింపు లను మంజూరుచేస్తుండడం ఎఫ్‌డీటీఎల్ నిబంధనలను నీరుగార్చిందని తెలిపింది. తాత్కాలిక చర్యలుగా ప్రవేశపెట్టిన ఈ సడలింపుల వల్ల పైలట్లకు విశ్రాంతి ఉండట్లేదని పేర్కొంది. దీనివల్ల వారు మానసికంగా, శారీరకంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వెల్లడించింది. ఎఫ్‌డీటీఎల్ నిబంధనలను వెంటనే అమలుచేయడానికి మార్గదర్శకాలు రూపొందించాలని డీజీసీఏను కోరింది.

# జర్నలిస్టుల అక్రిడిటేషన్ పరిమితిని తొలగించాలి.....

## మీడియా అకాడమీకి శేరిలింగంపల్లి మండల జర్నలిస్టుల విన్నపం.....



శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :మండల స్థాయిలో జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల సంఖ్యపై ప్రభుత్వం విధించిన పరిమితిని వెంటనే సడలించాలని, క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ (టీ యు డబుల్యూ జే )జేశేరిలింగంపల్లి మండల కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం మీడియా అకాడమీ చైర్మన్‌కు రాసిన వినతి పత్రాన్ని జర్నలిస్టులు విడుదల చేశారు.

**వినతి పత్రంలో జర్నలిస్టులు పేర్కొన్న ముఖ్యాంశాలు ఇవే:**

1) ప్రస్తుతం ఒక పత్రికకు కేవలం ఇద్దరికి (1o1) మాత్రమే అక్రిడిటేషన్ కార్డులు పరిమితం చేయడం వల్ల, అదే పత్రికలో దశాబ్దాలుగా పనిచేస్తున్న ఇతర విలేకరులు గుర్తింపు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వార్తల పరిధి పెరిగిన దృష్ట్యా ఎక్కువ మంది విలేకరుల అవసరం ఉందని, ఈ పరిమితి వల్ల అర్హత ఉన్న మెజారిటీ జర్నలిస్టులు ప్రభుత్వ ప్రయోజనాలకు దూరమవుతున్నారని పేర్కొన్నారు. అధికారిక గుర్తింపు కార్డులు లేకపోవడం వల్ల ప్రభుత్వ కార్యక్రమాల కవరేజీలో జర్నలిస్టులకు రక్షణ, గుర్తింపు కరువవుతోందని, ఇది జర్నలిజం వృత్తిపై ఆధారపడిన వారి భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో కార్డులు కలిగి ఉండి, ప్రస్తుత కొత్త 'కోటా' నిబంధనల వల్ల కార్డులు కోల్పోతున్న సీనియర్ జర్నలిస్టుల పరిస్థితిని ప్రత్యేకంగా పరిశీలించాలని కోరారు.

**డిమాండ్.....**

పత్రికల సర్క్యులేషన్ మరియు క్షేత్రస్థాయి అవసరాల ప్రాతిపదికన కార్డుల సంఖ్యను పెంచాలని యూనియన్ నేతలు కోరారు. మీడియా అకాడమీ మరియు యూనియన్ పెద్దలు ప్రభుత్వంపై సానుకూల ఒత్తిడి తెచ్చి, ఈ అహేతుకమైన పరిమితిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని విన్నవించారు.

**ఈ విజ్ఞప్తి చేసిన వారిలో శేరిలింగంపల్లి మండల**

టీ యు డబుల్యూ జే శేరిలింగంపల్లి ప్రెసిడెంట్ కొండ విజయ్ కుమార్, జిల్లా నాయకులు మాధవ్ రెడ్డి, సత్యనారాయణ, సీనియర్ జర్నలిస్టులు శ్యామ్, మల్లేష్,భూమేష్, విజయ్, ప్రవీణ్, నరేష్, గిరి, శంకర్, షర్ఫుద్దీన్, ప్రవీణ్, నర్సింహా, షఫీ, శశి, మల్లేష్, రత్నం, సింహాద్రి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ ఉన్నత పాఠశాలో పదవ తరగతి 2026 పరీక్ష ఫలితాల్లో ప్రభంజనం



**కూకట్ పల్లి, మే 02 (క్రైమ్ మిర్రర్) :** పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఎప్పుడూ ముందుండి తనకంటూ ఒక ప్రత్యేక సత్తా చాటిన జగద్గిరిగుట్ట కాకతీయ టెక్నో స్కూల్లో ఈ సారి చరిత్రలో మొదటిసారి గా 583 మార్కులు దొగిపర్తి దేదీప్య సాధించి తన ప్రతిభను చాటింది. ఈ సందర్భంగా ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు. ప్రథమ స్థానంలో నిలిచి 583 మార్కులు సాధించిన దోగిపర్తి దేదీప్య ను వారి తల్లిదండ్రులు దోగిపర్తి శ్రీనివాస్ నాగమణి లను, ద్వితీయ స్థానంలో నిలిచి 561 మార్కులు సాధించిన పద్దాని వెన్నెల వారి తల్లిదండ్రులు పద్దాని జనార్ధన్ నిర్మలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్, ప్రిన్సిపల్ మాట్లాడుతూ నిరంతరం అధ్యాపకుల కఠోర శ్రమ, విద్యార్థుల కృషి, పట్టుదల తల్లిదండ్రుల ప్రోత్సాహం అందరి సమిష్టి కృషి వల్ల ఈ ఫలితాలు వచ్చాయని అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వీరితోపాటు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో పాటు పూర్తిస్థాయి ఉత్తీర్ణత శాతం సాధించినందుకు అధ్యాపకులకు, విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానంలో నిలుస్తారని భవిష్యత్తులో సాధించే ఘనవిజయాలు వారిని సమాజంలో ఉన్నత స్థానంలో నిలబడతాయని అటువంటి భవిష్యత్తు వారికి రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ పి తిరుపతి రావు, ఎ రామేశ్వర్ రావు, పి.సురేష్, ఎస్ శ్రీధర్, రవీంద్ర బాబు, ప్రిన్సిపాల్ కె.ఎస్. ఎన్.మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ టి.పరమేశ్వరి, పి.కవిత, ఎం.దుర్గా భవాని, మేరీ, విజయలక్ష్మి, ఆనంద్ మదిలెట్టి, సింధూర్ ప్రబంధన్ తదితరులు పాల్గొన్నారు.





## కూకట్ పల్లి నల్ల చెరువు పార్క్ శిలాఫలకం తొలగింపు

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిర్యాదుల నేపథ్యంలో తొలగించిన హైడ్రా**



**కూకట్ పల్లి, మే 02 (క్రైమ్ మిర్రర్) :** గత ప్రభుత్వ హయంలో కూకట్ పల్లి లోని నల్లచెరువు అభివృధి పనులు చేపట్టగా దానినీ హైడ్రా ఆధ్వర్యంలో ప్రస్తుత ప్రభుత్వం కొనసాగించి పూర్తి చేయగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు. అయితే ప్రోటోకాల్ నిబంధనలను ఉల్లంఘిస్తూ ఏ పదవీ హోదా లేని కాంగ్రెస్ పార్టీ నాయకుడు బండి రమేష్ పేరును శిలాఫలకం పై పెట్టారు. ఈ విషయం పై గత అసెంబ్లీ సమావేశాలలో మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పీకర్ దృష్టి కి తీసుకెళ్లారు. జిల్లా స్థాయిలో ప్రోటోకాల్ దక్కాల్సిన ఇద్దరూ ఎమ్మెల్సీ లను కాదని ఏ పదవీ లేని కాంగ్రెస్ నాయకుడి పేరును శిలాఫలకం పై చేర్చడాన్ని తీవ్రంగా ఖండించారు. అంతే కాకుండా జిల్లా కలెక్టర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వరకు లేఖ రాసి ప్రోటోకాల్ ఉల్లంఘన విషయాన్ని బహిర్గతం చేశారు. ఈ విషయంతో హైడ్రా అధికారులు కంగారు పడటంతో పాటు ఇటీవల కాలంగా హైడ్రాకు అన్ని చోట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతున్న సందర్భంగా వెనక్కి తగ్గిన హైడ్రా అధికారులు కూకట్ పల్లి నల్ల చెరువు ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన శిలా ఫలకాన్ని అక్కడి నుంచి తొలగించారు. హైదరాబాద్ మహా నగరంలో రెండు చెరువులను అభివృధి చేశామని చెప్పుకున్న హైడ్రా కు ఆ రెండు చెరువుల విషయంతో చేదు అనుభవాలు ఎదురు కావడం గమనార్హం.


క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595


## జేఎన్టీయూహెచ్‌లో ఏబీవీపీ విలేకరుల సమావేశం ఫీజు రీయింబర్స్మెంట్‌పై ఆగ్రహం!

**కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీమార్స్మెంట్ పథకం ఎత్తివేయడం అత్యంత బాధాకరరం**

**పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లు వెంటనే విడుదల చేయాలి**

**జేఎన్టీయూహెచ్ క్యాంపస్ ప్రెసిడెంట్ దీపిక**




**కూకట్ పల్లి, మే 02 (క్రైమ్ మిర్రర్) :** జేఎన్టీయూహెచ్‌లో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో శనివారం ఫీజు రీయింబర్స్మెంట్ అంశంపై పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు ప్రభుత్వ విధానాలపై జేఎన్టీయూహెచ్ క్యాంపస్ ప్రెసిడెంట్ దీపిక తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ మేరకు ప్రస్తుత ప్రభుత్వం ఫీజు రీమార్స్మెంట్ పథకం ఎత్తివేయడం అత్యంత బాధాకరమని దీపిక ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇదే విధంగా కొనసాగితే, విద్యార్థి లోకాన్ని ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టి ప్రభుత్వాన్ని గద్దె దించేంతవరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ స్కాలర్షిప్‌లు చెల్లించాలని డిమాండ్ చేశారు. దాదాపు రూ.10,000 కోట్ల స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడొద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వ చర్యల కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కొందరు ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. "స్కాలర్షిప్ అనేది ప్రభుత్వ బిక్ష కాదు -- అది విద్యార్థుల హక్కు" అని స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోకపోతే, జేఎన్టీయూహెచ్ వేదికగా భారీ విద్యార్థి ఉద్యమాలకు శ్రీకారం చుడతామని ఏబీవీపీ నాయకులు హెచ్చరించారు.



## రోడ్డు ప్రమాద బాధితుడికి 'ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్' ఆర్థిక భరోసా

**మంచిర్యాల మే 2 (క్రైమ్ మిర్రర్) :** హాజీపూర్ మండలం గడ్పూర్ గ్రామానికి చెందిన జాల సాయికుమార్ అనే యువకుడు వారం రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. తలకు బలమైన దెబ్బ తగలడంతో మెదడులో రక్తం గడ్డకట్టి ప్రస్తుతం ఆయన కోమాలో చికిత్స పొందుతున్నారు.సాయికుమార్ ప్రాణాలు కాపాడాలంటే అత్యవసరంగా ఆపరేషన్ చేయాలని, అందుకు సుమారు 10 నుండి 15 లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు వెల్లడించారు. నిరుపేద కుటుంబం కావడంతో అంత పెద్ద మొత్తాన్ని సమకూర్చుకోలేక,సరైన వైద్యం అందక బాధితుడి కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడిపోయింది.ఈ క్రమంలో వారు ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ ను ఆశ్రయించారు.బాధితుడి పరిస్థితిపై సానుకూలంగా స్పందించిన ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు,శనివారం గడ్పూర్ గ్రామంలోని బాధితుని నివాసాన్ని సందర్శించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.ట్రస్ట్ తరపున రూ. 15,000/- ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో అందజేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ ఒక నిరుపేద యువకుడి ప్రాణాలను కాపాడడానికి మానవతావాదులు, ఇతర స్వచ్ఛంద సంస్థలు,దాతలు పెద్ద మనసుతో ముందుకు రావాలని కోరారు. సాయికుమార్ కోలుకోవడానికి ప్రతి ఒక్కరూ తమకు తోచిన సహాయం అందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు సుంకరి మల్లేష్,సభ్యులు భూమేష్,హాజీపూర్ మండల విద్యాధికారి తిరుపతి రెడ్డి ఉప సర్పంచ్ బేర వెంకటేష్ షబీర్,వెంకటేష్, పోషన్నతదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితా సవరణ పై మల్కాజ్గిరి జోనల్ కమిషనర్ అవగాహన కార్యక్రమం

**జోనల్ కార్యాలయంలో రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించిన జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్**



**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి :** మల్కాజిగిరి జోనల్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జోనల్ కమీషనర్ సంచిత్ గంగ్వార్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జోనల్ కమిషనర్ మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణకు సంబంధించిన ప్రీ-స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలపై సమగ్రంగా వివరించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, ఖచ్చితత్వం, సమగ్రతను పాటించాలని సూచించారు.అలాగే, ప్రీ-స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలలో భాగంగా బూత్ లెవల్ ఆఫీసర్లు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను ధృవీకరించడం, సేకరించడం, నవీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రక్రియను నిబంధనలకు అనుగుణంగా సక్రమంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు .సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ అభిప్రాయాలు, సూచనలు జోనల్ కమీషనర్ కి తెలిపారు. వాటిని పరిగణనలోకి తీసుకుని అవసరమైన చర్యలు తీసుకుంటామని జోనల్ కమిషనర్ హామీ ఇచ్చారు.మల్కాజిగిరి జోన్ పరిధిలో ఓటరు జాబితా సవరణ ప్రక్రియను సజావుగా, పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీల సహకారం అవసరమని సమావేశం ముగింపు సందర్భంగా జోనల్ కమిషనర్ పేర్కొన్నారు.

## రామాలయంలో శ్రీ గరుడ హనుమాన్ మూర్తుల స్థాపన

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న జనంపల్లి పురేందర్ రెడ్డి**



**కూకట్ పల్లి, మే 02 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి రామాలయ దేవాలయంలో గత పది రోజుల నుంచి అంగరంగ వైభవంగా పలు పూజా కార్యక్రమాలు జరుగుచున్నాయి. శనివారం పూజా కార్యక్రమానికి రామాలయ మాజీ చైర్మన్ గొట్టుముక్కల పెద్ద భాస్కర రావు సమక్షంలో రామాలయం దేవాలయంలో పూజా కార్యక్రమంలో రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. స్వామివారి ఆశీస్సులు తెలంగాణ ప్రజానీకానికి, కూకట్ పల్లి ప్రజలు ఎల్లప్పుడూ ఉండాలని సుఖసంతోషాలతో అష్ట శ్వర్యాలతో ఆరోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. అనంతరం మాజీ చైర్మన్ గొట్టుముక్కుల పెద్ద భాస్కరరావు జనంపల్లి పురేందర్ రెడ్డిని శాలువతో సన్మానం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ శ్రీధర్, సూర్యనారాయణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
6 ఆదివారం 3-5-2026



## జనగణన శిక్షణ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన వెంకటేశ్వర నాయక్

**చౌటుప్పల్, మే03, క్రైమ్ మిర్రర్ :** సెన్సెస్ 2027 జనగణన ప్రక్రియలో భాగంగా నిర్వహిస్తున్న 2వ బ్యాచ్ మొదటి రోజు ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ను నూతన మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర నాయక్ శనివారం పర్యవేక్షించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్లకు సెన్సెస్ నిర్వహణ, డేటా సేకరణలోని మెళకువలు మరియు సాంకేతిక అంశాలపై మాస్టర్ ట్రైనర్లు దశరథ, ప్రసాద్ సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ...ప్రతి ఎన్యూమరేటర్, సూపర్వైజర్ అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించి, ప్రజల నుండి ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలని సూచించారు. దేశ భవిష్యత్తు ప్రణాళికలకు ఈ గణాంకాలు ఎంతో కీలకమని, కాబట్టి డేటా నమోదులో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్త వహించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఆర్వో అంజయ్య, సీనియర్ అసిస్టెంట్ రఘుపతి, సెన్సెస్ టెక్నికల్ అసిస్టెంట్ ప్రవళిక, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ షిరిడి సాయిబాబా 18 వ వార్షికోత్సవం

### ప్రత్యేక పూజలు నిర్వహించిన కమిటీ చైర్మన్ సాధు ప్రతాప్ రెడ్డి



**కూకట్ పల్లి, మే 02 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలాజీ నగర్ డివిజన్ లో వెలసిన శ్రీ షిర్డీ సాయిబాబా మందిరశీ 18వ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ సాధు ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నసమారాధన కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం గుడి చైర్మన్ అనంతరం గుడి చైర్మన్ సాధు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఏ కష్టం వచ్చినా ఆలయాలకు వెళ్లి తమ కష్టాన్ని చెప్పుకుంటారని, అలాగే మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని అన్నారు. బాబా దయవల్ల బాలాజీ నగర్ డివిజన్ లోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ బాబాని వేడుకున్నారు. ఈ కార్యక్రమానికి వేల సంఖ్యలో భక్తులు పాల్గొని సాయిబాబా వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రంగారెడ్డి జిల్లా, మండలవారీగా, షాద్నగర్, కేశంపేట, కడ్తాల్, కందుకూరు, కొత్తూరు, తలకొండపల్లి అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈక్రింది నెంబరుకు సంప్రదించగలరు.
Email ID: crimemirrorts@gmail.com
9393 44 6188

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుంది

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్, మే 02 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం విజయవంతంగా పూర్తయిన సందర్భంగా శనివారం కొంపల్లి లోని కె.వి.ఆర్ ఫంక్షన్ హాల్‌లో సీఈఓ కాంతమ్మ అధ్యక్షతన నిర్వహించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొని జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు నేరుగా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువస్తున్నాయని అన్నారు. పేదలు, రైతులు, మహిళలు, యువత, మైనారిటీ వర్గాల సంక్షేమానికి



రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రత్యేకంగా మైనారిటీ వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోందని, మైనారిటీ యువతకు ఉచిత స్కూటీలు, మహిళలకు ఉచిత కుట్టుమిషన్లు అందించడం ద్వారా వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ స్వావలంబన దిశగా ప్రభుత్వం ముందుకెళ్తోందని స్పష్టం చేశారు. ఈ పథకాలు మైనారిటీ కుటుంబాల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి ఇప్పటివరకు మైనారిటీ మహిళలకు సుమారు 400 ఉచిత కుట్టుమిషన్లు పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కుట్టుమిషన్లు మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, వారి కుటుంబాల ఆర్థిక స్థిరత్వాన్ని మెరుగుపరచడంలో కీలకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.

అలాగే ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కరించడమే ప్రజా పాలన యొక్క ముఖ్య ఉద్దేశమని, ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాలు అందేలా కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, అన్ని శాఖల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్ కె ఎన్ ఆర్ గార్డెన్స్ లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సమావేశం

## పలు కీలక సూచనలు చేసిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్





**కూకట్ పల్లి, మే 02 (క్రైమ్ మిర్రర్) :** సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సమావేశం శనివారం కూకట్ పల్లి లోని ఎన్ కె ఎన్ ఆర్ గార్డెన్స్ లో వినోద్ సాంఘిక సంక్షేమ శాఖ, విజయ్ కుమారి డిస్టిక్ ఎడ్యుకేటివ్, హనుమంత్ డిప్యూటీ కమిషనర్, స్వామి కూకట్ పల్లి ఎంఆర్ఓ, శ్రీనివాస్ బాలానగర్ ఎమ్మార్వో, రవీంద్ర మండల్ ఎగ్జిక్యూటివ్, సుబ్బారావు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, అధికారుల తో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో విస్తృతస్థాయి అవగాహన కల్పించడం, పాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం, స్థానిక సమస్యలు, అభివృద్ధి ప్రాధాన్యతలను గుర్తించడం, ఈ సమావేశ లక్ష్యం అంటూ అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం కొనసాగిస్తున్న పథకాలు రైతుభరోసా, ఇందిరమ్మఇళ్లు, మహాలక్ష్మి, గృహజ్యోతి, సన్నరకం వరి, బోనస్ చేయూతపెన్షన్లు, కల్యాణలక్ష్మి తదితర పథకాలతోపాటు భవిష్యత్తులో అమలు చేయబోయే పథకాలగురించి అధికారులు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమానికి పార్టీ తరఫున హాజరైన టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ మాట్లాడుతూ ప్రజలే కేంద్రంగా పారదర్శకత ధ్యేయంగా ప్రజల భాగస్వామ్యంతో స్థానిక అభివృద్ధి అవసరాల గుర్తింపు తద్వారా వాటి పరిష్కారం కోసం అవసరమైన కార్యాచరణ ప్రణాళిక ఏర్పాటుకు ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజల మధ్య నేరుగా సత్సంబంధాల కోసం ఈ కార్యక్రమం తోడ్పడుతుందన్నారు. కార్యక్రమంలో విద్యాశాఖ, రెవెన్యూ, సిఎంసి పోలీసు తదితర శాఖల అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, సేవ్ దళ్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పిల్లల్లో క్రమశిక్షణ కు విబిఎస్ ఎంతగానో ఉపయోగపడుతుంది

### పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చంద్రారెడ్డి



**కూకట్ పల్లి, మే 02 (క్రైమ్ మిర్రర్) :** పిల్లల్లో క్రమశిక్షణ, దేవునిపై భక్తి, భయం, పెద్దల పట్ల విధేయత తీసుకువచ్చేందుకు వెకేషన్ బైబిల్ స్కూల్ (వి.బి.ఎస్) సమ్మర్ క్యాంపు ఎంతగానో ఉపయోగపడుతుందని పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి తెలిపారు. పాపిరెడ్డి నగర్ లోని ఫిలడెల్ఫియా ప్రార్థన మందిరంలో గత పది రోజుల్లోగా కొనసాగిన వి.బి.ఎస్ సమ్మర్ క్యాంప్ శనివారం ముగిసింది. ఈ సందర్భంగా నిర్వాహకులు పిల్లలతో కలిసి నిర్వహించిన ర్యాలీని చంద్రారెడ్డి ప్రారంభించి పాల్గొన్నారు. పిల్లలకు ఉచిత సమ్మర్ క్యాంప్ లు ఏర్పాటు చేసి మంచి విషయాలను బోధిస్తూ నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దే మహత్తర కార్యక్రమాలను చేపడుతున్న నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో స్థానిక సంఘకాపరి పాస్టర్. జోబెజ్, నాయకులు తెట్టెబావి ఆనంద్, సంఘపెద్దలు ఇజ్రాయిల్, రాజ్ కుమార్, ప్రమోద్, ప్రభుకుమార్, బాలకృష్ణారెడ్డి, ప్రసంగి, ప్రేమయ్య, దయాకర్, శాంతి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల కోసం పిజెఆర్ చేసిన సేవలు మరువలేనివి

## పిజెఆర్ అవార్డ్ ప్రకటన పై హర్షం వ్యక్తం చేసిన కర్క నాగరాజు

**ాలానగర్, మే 02 (క్రైమ్ మిర్రర్) :** మేడే ను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ రవీంద్ర భారతిలో వచ్చే సంవత్సరం నుండి అర్హులైన కార్మికులకు పీజేఆర్ లైఫ్ టైమ్ అవార్డ్ ఇస్తామని ప్రకటించడం పట్ల కూకట్ పల్లి పీజేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు, నియోజకవర్గ ఐ.ఎన్.టి.యు.సి అధ్యక్షులు కర్కనాగరాజు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. దివంగత నేత కార్మిక నాయకుడు పీజేఆర్ పేరు పై లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డ్ ఇవ్వడం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి కి, కార్మిక శాఖ మంత్రి కి, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం లోనే పీజేఆర్ కి న్యాయం జరిగింది. గత సంవత్సరం గచ్చిబౌలి లో ప్లైఓవర్ కు పీజేఆర్ పేరు పెట్టడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ భవిష్యత్ తరాలకు కూడా పీజేఆర్ పేరు గుర్తుండే విధంగా తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ఆనందం వ్యక్తం చేశారు. పీజేఆర్ కాంగ్రెస్ పార్టీకి కార్మిక లోకానికి చేసిన సేవలు మరువలేనివి. 1995 లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వాన్ని సి.ఎల్.పి నాయకుడిగా కేవలం 26 మంది ఎమ్మెల్యేల తో అప్పటి ప్రభుత్వాన్ని ప్రజాసమస్యలపై అలుపెరుగని పోరాటం చేశారు. స్వపక్షం అయిన విపక్షం అయిన ప్రజా సమస్యలపై తన గళాన్ని విప్పి సమస్యలను పరిష్కరించారు. హైదరాబాద్ నగరంలో స్లమ్ బస్తీలలో పేదప్రజల నివసిస్తునున్నరంటే అది పీజేఆర్ కృషి వల్లనే, 610 జీవో, పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటరీ , ఆలమట్టి డ్యామ్, ముల్కీ నిబంధనలు, హైదరాబాద్ నగరానికి కృష్ణా జలాలు, గోదావరి జలాలు, భవిష్యత్తు ను దృష్టి లో పెట్టుకొని హైదరాబాద్ నగరానికి మెట్రో కావాలని ఢిల్లీ కి వెళ్లి అప్పటి మెట్రో పితామహుడు శ్రీధర్ ను కలిసి పోరాటం చేశారు. పెద్దమనుషుల ఒప్పందం, తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయం పై అసెంబ్లీ లో ఆయన చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోతుంది. అన్న అంటే నేను ఉన్న అనే విధంగా రాష్ట్రం లో ఎవ్వరికి ఎ కష్టం వచ్చిన స్పందిస్తూ కార్మికుల సమస్యలపై యాజమాన్యాలతో నిరంతరం పోరాటం చేసిన వ్యక్తి అని కొనియాడారు. ఐడిల్ పరిశ్రమలో 20 మంది కార్మికులు డిటనేటర్ పేలి మరణిస్తే యాజమాన్యాన్ని ఒప్పించి అప్పట్లో ఒక్కొక్కరికి 15 లక్షలు, మెడికల్ ట్రీట్మెంట్, కుటుంబసభ్యులకు ఒకరికి ఉద్యోగం ఇప్పించడం దేశంలోనే చర్చనీయాంశం అయ్యింది. సోనియా గాంధీ పీజేఆర్ చేసిన పనిని అభినందించారు. కూకట్ పల్లి మూసాపేట్ ప్రాంతంలో శ్రీకాకుళం కు చెందిన వలస కార్మికులు సెప్టిక్ ట్యాంకు లో గాలి ఆడక చనిపోతే యాజమాన్యం తో పోరాడి ఒక్కొక్కరికి 15 లక్షలు ఇప్పించారు. ఇలా కార్మికులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తన సమస్య గా భావించి కార్మికుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. వారు చేసిన సేవలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వచ్చే సంవత్సరం నుండి లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డ్ కార్మికులకు ఇస్తామని ప్రకటించడం పట్ల నిజమైన కార్మిక నాయకుడికి ఘనమైన నివాళి అర్పించినట్లయింది. తన తండ్రి చేసిన సేవలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి విజయం సాధించిన ఖైరతాబాద్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే, మాజీ కార్పొరేటర్ విజయారెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు.



# మల్లికార్జున రైస్ మిల్లును అకస్మికంగా తనిఖీ చేసిన, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,భువనగిరి ఎంపీ చామల కుమార్ రెడ్డి





**ఆత్మకూరు(ఎం),మే02/క్రైమ్ మిర్రర్:** ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగవద్దని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి కలిసి ఆలేరు పట్టణంలో ఉన్న మల్లికార్జున రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైస్ మిల్ వద్ద పెద్ద ఎత్తున ధాన్యం లోడులతో ఉన్న లారీలను చూసి వెంటనే ఎక్కువమంది హమాలీలను పెట్టి రైస్ మిల్లులో నిల్వ చేయాలని వెంటనే ఆ లారీలను గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు పంపించాలని రైస్ మిల్ యజమానితో మాట్లాడారు. అనంతరం ఆలేరు పట్టణంలోని మార్కెట్ యార్డ్ లో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రం వద్దకు వెళ్లి పెద్ద ఎత్తున వచ్చిన దాన్యం రాశులను సందర్శించారు.అక్కడి హమాలీలతో రైతులతో మాట్లాడి ఎలాంటి ఇబ్బందులు తలెత్తుతున్నాయో అడిగి తెలుసుకున్నారు.ఎక్కడ ఏ రైతుకు ఇబ్బంది కలగకుండా అన్ని రకాలుగా సహాయాలు అందించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

# నకిలీ విత్తనాలపై కఠిన చర్యలు: జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల మే 2 (క్రైమ్ మిర్రర్):** జిల్లాలో నకిలీ, నిషేధిత విత్తనాల విక్రయాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల భవనంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు ఈ కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి రాజేశ్వరి పాల్గొన్నారు.రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. నకిలీ విత్తనాల వల్ల రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం గుర్తించిన నాణ్యమైన విత్తనాల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.విత్తనాలు, క్రిమిసంహారక మందుల విక్రయ కేంద్రాలపై తనిఖీలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించే డీలర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. నిషేధిత కలుపు మందుల వినియోగం వల్ల కలిగే నష్టాలపై రైతులకు వివరించాలని చెప్పారు.టాస్క్‌ఫోర్స్ బృందాలు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేసి అక్రమ విత్తనాల నిల్వలను గుర్తించి తనిఖీలు చేపట్టాలని సూచించారు.పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఫార్మా కంపెనీ ప్రమాదంలో చనిపోయిన వ్యక్తికి నష్ట పరిహారం

### 1కోటి 50 లక్షల పరిహారం ఇప్పించిన ఎమ్మెల్యే వేముల వీరేశం



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలంలోని నిన్న పిట్టంపల్లి గ్రామ సమీపంలో ఉన్న నోస్ ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలుడు సంబంధించి చిన్నకాపర్తి కి చెందిన బొడ్డు బాలకృష్ణ అనే వ్యక్తి మృతి చెందాడు విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వేముల వీరేశం నోస్ కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి ఒక కోటి 50 లక్షల పరిహారాన్ని బాధిత కుటుంబానికి ఇప్పించారు

## నల్గొండలో అంతర్రాష్ట్ర గంజాయి ముఠా అరెస్ట్

### ఐదుగురు నిందితుల నుండి 3 లక్షల సొత్తు స్వాధీనం.






**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమైన మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా, నల్గొండ జిల్లా పోలీసులు భారీ గంజాయి ముఠాను పట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్-ఒరిస్సా సరిహద్దు ప్రాంతం నుండి, అక్రమంగా గంజాయిని తరలించి నల్గొండలో విక్రయిస్తున్న కోరేపల్లి అభినవ్, సింగపంగా రాకేశ్, మల్లె మోహన్ కృష్ణ, ధరావత్ రాజేశ్, బత్తుల శివ సాయిలను నల్గొండ టూ టౌన్ ఎస్ఐ వై. సైదులు, సిబ్బంది శనివారం మధ్యాహ్నం ఉడిపి హోటల్ సమీపంలో దాడి చేసి అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న మరో ఆరుగురు నిందితుల కోసం, గాలింపు చర్యలు చేపట్టినట్లు అడిషనల్ ఎస్పీ రమేశ్ వెల్లడించారు. నిందితుల నుండి లక్ష రూపాయల విలువైన 5 కిలోల గంజాయితో పాటు, దొంగిలించిన పల్సర్ 220 బైక్, మరో పల్సర్ ఎన్ఎస్-160, ఐదు సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు అభినవ్ తన వ్యసనాల కోసం, ఏఓబీలోని సీలేరు ప్రాంతం నుండి తక్కువ ధరకు గంజాయిని, కొనుగోలు చేసి పట్టణంలోని యువతకు విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది. ఈ ముఠాపై ఎన్డిపిఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..గంజాయి సరఫరా చేసేవారే కాకుండా, సేవించే వారిపై కూడా ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. కేసును సమర్థవంతంగా ఛేదించిన డిఎస్పీ శివరాం రెడ్డి, సీఐ రాఘవరావు, ఎస్ఐ సైదులు, సిబ్బందిని ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రత్యేకంగా అభినందించారు.

## కేంద్ర ప్రభుత్వం అసమర్ధత వలనే వాణిజ్య గ్యాస్ ధరలు పెరుగుదల

### జె వి చలపతిరావు సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు




**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యాలయంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జె వి చలపతిరావు పాల్గొని మాట్లాడారు. సామ్రాజ్యవాదుల మధ్య పోటీలో భాగంగా అమెరికా, ఇజ్రాయిల్ కుట్రపూరితంగా ఇరాన్ పై యుద్ధాన్ని కొనసాగిస్తున్నది. చమురు స్థావరాలను ఆక్రమించేందుకే పశ్చిమ ఆసియా దేశాలపై దాడులు చేస్తున్నారు. యుద్ధాలు సంక్షోభాలను సృష్టిస్తున్నాయి. ఇరాన్ పై జరుగుతున్న యుద్ధం కారణంగా అనేక దేశాల్లో గ్యాస్, చమురు ధరలు పెరుగుతున్నాయి. యుద్ధం ప్రభావం భారతదేశంపై పడుతున్నది. భారతదేశంలో కొనసాగుతున్న బిజెపి ప్రభుత్వం అసమర్ధ, దళారీ విధానాల వలన మనదేశంలో వాణిజ్య గ్యాస్ ధరలు 993 రూపాయలు పెంచారు అంతే కాకుండా పెట్రోల్, డీజిల్ ధరలు కూడా పెరిగే ప్రమాదం పొంచి ఉన్నది ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత ధరలు ప్రజలు ఊహించిన విధంగానే పెంచుతున్నారు. గ్యాస్ ధరలు, చమురు ధరలు పెరగటం మూలంగా అన్ని రకాల వస్తువులు, నిత్యవసర సరుకుల ధరలు పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతున్నారు. మనదేశంలో సంక్షోభం వచ్చే ప్రమాదం పొంచి ఉన్నది యుద్ధాలకు వ్యతిరేకంగా మాట్లాడాల్సిన ప్రభుత్వం అమెరికాకు తొత్తుగా మారి సామ్రాజ్యోన్మాది, యుద్ధోన్మాధి ట్రంప్ కు గులాంగిరిగా దళారీగా ప్రధాని మోడీ మారిపోయినడు. దేశంలో జరుగుతున్న పరిస్థితులు, పెరుగుతున్న ధరలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. యుద్ధాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు అఖిలభారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి కోటేశ్వరరావు పార్టీ రాష్ట్ర నాయకులు డేవిడ్ కుమార్ ఖమ్మం జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య జిల్లా నాయకులు కోలా లక్ష్మీనారాయణ షేక్ ఖాసిం ఎం గిరి వై ప్రకాష్ శీలం సుదర్శన్ గొర్రెపాటి రమేష్ పి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ సలహాదారులుగా నియమితులైన హనుమంత రావుని మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం నాయకులు గుడ్ల శ్రీనివాస్ మహారాజ్

(బాలాపూర్ క్రైమ్ మిర్రర్)




## వేసవి సెలవుల్లో సమయాన్ని వృథా చేయకుండా నైతిక విలువలు, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలి

### ఫతేనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

**బాలానగర్, మే 02 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలోని నేతాజీ కాలనీ పైప్ రోడ్డులో గల రివైవల్ చర్చ్‌లో పాస్టర్ మాథ్యూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరానికి ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులను ఉద్దేశించి సతీష్ గౌడ్ మాట్లాడుతూ "వేసవి సెలవుల్లో సమయాన్ని వృథా చేయకుండా ఇలాంటి శిక్షణ శిబిరాల్లో పాల్గొని నైతిక విలువలు, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలని అన్నారు. చదువుతో పాటు ఆటపాటలు, కళలు నేర్చుకుంటేనే బంగారు భవిష్యత్తు సాధ్యం" అని సూచించారు.అనంతరం పాస్టర్ మాథ్యూ, వారి టీమ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. "చిన్నారుల సర్వతోముఖాభివృద్ధి కోసం ప్రతి సంవత్సరం ఇంత చక్కని శిబిరం నిర్వహిస్తున్న మాథ్యూ పాస్టర్ కి, వారి టీమ్‌కు నా హృదయపూర్వక అభినందనలు. మీ సేవలు సమాజానికి ఆదర్శం" అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో చర్చ్ కమిటీ సభ్యులు, వాలంటీర్లు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, బిక్షపతి భాగయ్య సురేందర్, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చిన్నారులకు స్వీట్లు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు.

## బాధ్యతలు స్వీకరించిన వేంకటేశ్వర నాయక్

### చౌటుప్పల్ పురపాలక సంఘం నూతన కమిషనర్‌గా వేంకటేశ్వర నాయక్



**చౌటుప్పల్, మే03, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పురపాలక నూతన కమిషనర్ గా వెంకటేశ్వర నాయక్ శనివారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా పురపాలక కార్యాలయంలో ఆయనకు పుర చైర్ పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్, సిబ్బంది, స్థానిక నాయకులు పుష్ప గుచ్ఛం అందజేసి ఘనస్వాగతం పలికారు. వెంకటేశ్వర నాయక్ నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం చైర్ పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి పట్టణంలోని తాజా పరిస్థితులను, కొనసాగుతున్న అభివృద్ధి పనులు మరియు పారిశుధ్య నిర్వహణపై వారు ప్రాథమికంగా చర్చించారు.కార్యాలయ అధికారులతో ప్రాథమిక సమావేశంను నిర్వహించారు. పట్టణ అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. పారిశుధ్యం, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది సహకరించాలని ఆయన కోరారు.

## సిఐటియు ఆధ్వర్యంలో మేడే వారోత్సవం



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** 140వ మేడే వారోత్సవంలో భాగంగా బాలాపూర్ చౌరస్తా వద్ద డిసిఎం, ఆటో ట్రాలీ ట్రాన్స్ పోర్ట్ యూనియన్ ఆధ్వర్యంలో సీఐటీయూ యూనియన్ జెండా ఆవిష్కరణ చేసారు. అనంతరం సిఐటియు నాయకులు సుంకోజీ యాదగిరి చారి, ట్రాన్స్ పోర్ట్ యూనియన్ నాయకులు వెల్లంకి లక్ష్మరెడ్డి మాట్లాడుతూ ట్రాన్స్ పోర్ట్ రంగంలోని డ్రైవర్లను ఆర్టిఏ, ట్రాఫిక్ పోలీసులు అధికారులు చల్లన్లా పేరుతో అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని, కాబట్టి సిఐటీయు యూనియన్ ఆధ్వర్యంలో మేడే స్ఫూర్తితో మున్సిపల్ కార్మికులు అసంఘటిత రంగ కార్మికులు అంగన్వాడీ ఆశ వర్కర్స్, కంపెనీలలో పనిచేసే కార్మికులు, ట్రాన్స్ పోర్ట్ రంగం కార్మికులు, ఉద్యోగస్తులు ఐక్యంగా కలిసి ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిక్షపతి, నర్సింహా రెడ్డి, సత్తాయ్య, యాదిరెడ్డి, మల్లారెడ్డి, సురేందర్ రెడ్డి, సుధాకర్ శ్రీశైలం, బాలకృష్ణ రెడ్డి, వేణు, అంజయ్య, బిక్షపతి, నాగరాజు, ప్రసాద్, వినేయ్ తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు


# ప్రజలకు సేవ చేసే అదృష్టం కార్పొరేటర్ గా మీకు లభించింది.. మాజీ మంత్రి పువ్వాడ..

**అనునిత్యం ప్రజల్లో ఉండి మీరు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను గడప గడపకు తిరిగి ప్రజలకు వివరించాలి...**

**కార్పొరేటర్ల సన్మాన కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్లు..**

ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:ఈనెల 7న పదవి విరమణ చేస్తున్న బీఆర్ఎస్ కార్పొరేటర్లకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తన క్యాంప్ కార్యాలయం నందు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.అయన మాట్లాడుతూ ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మీరు కార్పొరేటర్లుగా గెలిచారని ప్రజలకు ఎన్నో సేవలు అందించారని ఎప్పుడు ప్రజల్లో ఉండి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినందుకు శుభాకాంక్షలు తెలిపారు.రాజకీయ పరిపక్వత లేని వాళ్ళే నన్ను వదిలి పోయారురాజకీయ అనుభవం ఉన్నవాళ్లు నాతో ఉన్నారు.ఎవరు పోయిన ఇప్పుడు కార్పొరేషన్ పాలించే వాళ్ళకు నేను పెట్టిన బిక్ష.నాతో ఉన్న వాళ్ళకు ఈరోజే టికెట్లు ఏనౌన్స్ చేస్తున్న మీరు చేసిన సేవలు ఎప్పటికి మర్చిపోను.పార్టీ మారినోడి పరిస్థితి కన్నా ఉన్నవాళ్ల పరిస్థితి మెరుగ్గా ఉండి మన ప్రవర్తన బట్టే ప్రజలు గుర్తు పెట్టుకుంటారు..రాబోయే ఎన్నికల్లో ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని తయారుగా ఉన్నారు.మరలా రాబోయే రోజుల్లో జరిగే ఎన్నికల్లో సైతం కష్టపడి అత్యధిక స్థానాలు గెలవాలని పిలుపు



నిచ్చారు.సన్మానం చేసిన వారిలో కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ షేక్ మక్బుల్ దండా జ్యోతిరెడ్డి నాగండ్ల కోటేశ్వరరావుకూరాకుల వలరాజు శీలంశెట్టి రమ వీరభద్రం తోట గోవిందమ్మ రామారావు మాటేటి అరుణ నాగేశ్వరరావు బిక్కసాని ప్రశాంతి లక్ష్మి జస్వంత్ పసుమర్తి రామ్మోహన్ బుర్రి వెంకట్ కుమార్ బుడిగం శ్రీనివాస్ముక్కాల కమల పల్లా రోజ్లీనాపగడాల శ్రీవిద్య లకు సన్మానం చేశారు.కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణంమాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ జె సి కృష్ణ మాజీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు మాజీ గ్రంధాలయం చైర్మన్ ఖమర్ మాజీ సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాగచంద్ర రెడ్డి మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి నాయకులు అమరగాని వెంకన్న మిర్చిశాఖా అధ్యక్షులు మెంతుల శ్రీశైలం లీగల్ సెల్ కొత్త వెంకటేశ్వరరావు మహిళా నాయకురాలు కొల్లు పద్మ షకీనా ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ బ్యానర్ను చించివేసిన వారిపై మైలార్దేవ్పల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు






**గండిపేట(క్రైం మిర్రర్):** బీఆర్ఎస్ పార్టీ బ్యానర్ను చించి వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సులేమాన్నగర్ కంటెస్టెన్ కార్పొరేటర్ ఏర్వ సరిత మహేష్కుమార్ కోరారు. ఆయన శనివారం మైలార్దేవ్పల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి జన్మదినం సందర్భంగా దుర్గానగర్ రస్తాలో బీఆర్ఎస్ పార్టీ బ్యానర్ను ఏర్పాటు చేశామన్నారు. ఉదయం వచ్చి చూడగా బ్యానర్ను గుర్తు తెలియని వ్యక్తులు చించివేసి కిందపడేశారన్నారు. ఈ చర్యలకు పాల్పడిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని మైలార్దేవ్పల్లి పోలీసులను కోరారు. కొందరు కావాలనే బ్యానర్ను చించివేసి రాక్షస ఆనందం పొందుతున్నారన్నారు. మరోసారి ఇలాంటి చర్యలు చేపట్టకుండా బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు.

## మర్రిగూడలో బెల్టు షాపుల నిర్వహణపై ఉక్కుపాదం

**నిబంధనలు ఉల్లంఘిస్తే 25 వేల జరిమాన**

**మర్రిగూడ పంచాయతీ పాలకవర్గం హెచ్చరిక**




మర్రిగూడ(క్రైమ్ మిర్రర్): మర్రిగూడ గ్రామ పంచాయతీ పరిధిలో, అక్రమ మద్యం విక్రయాలకు అడ్డుకట్ట వేసేందుకు, సర్పంచ్ వీరమళ్ళ శిరీష లోకేష్ గౌడ్, పాలకవర్గం కీలక నిర్ణయం తీసుకున్నారు. మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు, గ్రామంలో శాంతి భద్రతలను కాపాడటంతో పాటు, ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని బెల్టు షాపులను పూర్తిగా నిషేధిస్తూ, పంచాయతీ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిబంధనను అతిక్రమించి ఎవరైనా అక్రమంగా మద్యం విక్రయాలు జరిపినట్లు తెలిస్తే, వారికి గ్రామ పంచాయతీ తరపున 25 వేల రూపాయల జరిమానా విధించనున్నట్లు స్పష్టం చేశారు. కేవలం జరిమానాతోనే సరిపెట్టకుండా, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై సంబంధిత శాఖల ద్వారా కఠినమైన చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామని సర్పంచ్ వీరమల్ల శిరీష లోకేష్ హెచ్చరించారు. గ్రామ పరిధిలోని ప్రజలందరూ, మద్యం విక్రయదారులు ఈ నూతన నిబంధనలను పాటించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.

## మైలార్దేవ్పల్లి పోలీస్స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**గండిపేట(క్రైం మిర్రర్):** గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన మైలార్దేవ్పల్లి పోలీస్స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారంం ఈ నెల 1వ తేదీన బ్లూ కోల్ట్ సిబ్బంది గౌస్ఖాన్, ఆంజనేయులు ఇద్దరు పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తుండగా మార్కండేయనగర్లోని ఎల్లమ్మ దేవాలయం నుంచి వెళ్తున్నారు. అక్కడ గుడి దగ్గర ఒక గుర్తు



తెలియని మగ వ్యక్తి వయస్సు అందాజా 30--35 సంవత్సరాల మధ్య ఉన్న వ్యక్తి పడిఉన్నాడన్నారు. వెంటనే అతడిని పరిశీలించగా అప్పటికే మృతి చెంది ఉన్నాడన్నారు. వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నించగా స్థానికంగా ఉంటూ భిక్షాటన చేస్తాడని స్థానికులు తెలిపారన్నారు. సరైన తిండి, ఆరోగ్యం సరిగ్గా లేక, మరే ఇతర కారణం చేతగానీ చనిపోయి ఉండవచ్చునని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకోని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి సంబంధితులు ఎవరైనా ఉంటే 8712680419, 8712566979లలో సమాచారం అందించాలని కోరారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జర్నలిస్టుల క్రీడా స్ఫూర్తి భేష్- రాజేంద్రనగర్ డీసీపీ ఎస్ శ్రీనివాస్






## రాజేంద్రనగర్ జర్నలిస్టులు ఆదర్శం- తోకల శ్రీనివాస్ రెడ్డి

గండిపేట(క్రైం మిర్రర్): రాజేంద్రనగర్ నియోజకవర్గం జర్నలిస్టుల క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం కన్నుల పండుగ జరిగింది. శివరాం పల్లి లోని విజయానంద్ స్టేడియం వేదికగా జరిగిన ఈ టోర్నమెంట్ ఉదయం 6 గంటల నుంచి రాత్రి పొద్దుపోయే వరకు రసవత్తరంగా సాగాయి. ఉత్కంఠ భరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్ లో గద్దె యాదగిరి టీం ఘనవిజయం సాధించింది. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన గద్దె యాదగిరి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎంపికయ్యారు. ద్వితీయ బహుమతిని వర్కాల చందు టీమ్ గెలుచుకున్నారు. మైలార్ దేవులపల్లి తాజా మాజీ కార్పొరేటర్ బీజేపీ సీనియర్ నాయకుడు తోకల శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం ఉదయం జ్యోతి వెలిగించి టోర్నమెంట్ పోటీలను ప్రారంభించారు. డీసీపీ ఎస్ శ్రీనివాస్ విజేతలకు బహుమతులను పథకాలను అందజేశారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ ద్వారా రాజేంద్రనగర్ జర్నలిస్టులు క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తున్న విధానం అభినందనీయమని ప్రశంసించారు. క్రీడలు మానసికల్లాసాన్ని కలిగించడమే కాకుండా వ్యక్తుల మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని మరింత పెంపొందిస్తాయని ఆయన అన్నారు. క్రీడా పోటీలను నిర్వహించడం వంటి మంచి పనులు చేస్తున్న జర్నలిస్టులకు తమ సహకారం ఎప్పటికీ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్, అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ నాగేశ్వర్ రావు, రాజేంద్రనగర్ ఇన్స్ పెక్టర్ ముత్తు యాదవ్, దేవాదాయ శాఖకు చెందిన శ్రీనివాస్ గౌడ్, సీనియర్ జర్నలిస్టు మ్యాడమ్ మధుసూదన్ , జర్నలిస్టులు నాయకులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యను అందించేందుకు తెలంగాణ ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలి

**ఆల్ కాలనీస్ ఫెడరేషన్ సభ్యుల ప్రతిపాదన**

గండిపేట(క్రైం మిర్రర్): నాణ్యమైన విద్యను అందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు తెలంగాణ ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలని బండ్లగూడ జాగీరు, కిస్మత్పూర్, హైదర్షాకోట్ల ఆల్ కాలనీస్ ఫెడరేషన్ సభ్యులు ప్రతిపాదించారు. తెలంగాణ వ్యాప్తంగా విపరీతంగా పెరుగుతున్న పాఠశాలల ఫీజులపై ఆందోళన నెలకొన్న నేపథ్యంలో బండ్లగూడ జాగీరు, కిస్మత్పూర్, హైదర్షాకోట్ల ఆల్ కాలనీస్ ఫెడరేషన్(ఏసిఎఫ్) రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ ఏర్పాటు చేయాలని రిటైర్డ్ ఐఏఎస్ విద్యా కమిషనర్ చైర్మన్ ఆకునూరి మురళీ, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిలను శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన విద్య కొందరికే పరిమితమైన విశేషాధికారం కాకూడదన్నారు. ప్రభుత్వ సహకారంతో, ఈ మోడల్ స్కూల్స్ ద్వారా తెలంగాణలో ఏ బిడ్డా ఖర్చు కారణంగా అవకాశాన్ని కోల్పోకుండా చూడవచ్చునన్నారు. గంధంగూడ స్థలాన్ని ప్రభుత్వ భూమిని ప్రజా ప్రయోజనానికి వినియోగించడంలో ఆదర్శంగా నిలిస్తుందన్నారు. మోడల్ స్కూల్ ఏర్పాటుకు



గంధంగూడ సర్వే నెంబర్ 43ను ప్రత్యేకంగా గుర్తించామన్నారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఈ పాత డంప్యార్డ్ స్థలాన్ని విద్య, సమాజ అభివద్ధి కేంద్రంగా మార్చాలన్నారు. మధ్య తరగతి, తక్కువ ఆదాయ కుటుంబాలపై ఆర్థిక భారాన్ని తగ్గించడంతో పాటు విద్యార్థుల సర్వతోముఖాభివద్ధిని నిర్ధారించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. అర్హత కలిగిన అధ్యాపకులతో ఉన్నత విద్యా ప్రమాణాలు, నియంత్రిత, అందుబాటులో ఉండే ఫీజుల నిర్మాణం, విద్య, క్రీడలు, జీవన నైపుణ్యాలు, వేలాధి మంది విద్యార్థులకు సేవలందించే మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. అధికారులు సానుకూలంగా స్పందించారన్నారు. ప్రభుత్వం త్వరితగతిన అనుమతులు మంజూరు చేసి అన్ని జిల్లాల్లో ఇలాంటి పాఠశాలలను ఏర్పాటుకు నాంది పలకాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ కాలనీ ఫెడరేషన్ కమిటీ సభ్యులు నదీమ్, నరేందర్బాబు తదితరులున్నారు.

# విద్యార్థులు చక్కగా చదువుకోని రాణించాలి

**రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్గౌడ్**

**గండిపేట(క్రైం మిర్రర్):** విద్యార్థులు చక్కగా చదువుకోని రాణించాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాశ్గౌడ్ సూచించారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతి పరీక్షా ఫలితాలలో తెలుగు మాధ్యమం విభాగంలో రాజేంద్రనగర్ మండలంలోని అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను శనివారం ఎమ్మెల్యే ప్రకాశ్గౌడ్ అభినందించి సన్మానించారు. అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఏ.మహేష్(548), ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థిని రూపశ్రీ(508), అలాగే ఆంగ్ల మాధ్యమంలో పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థిని చాందిని(518)లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుంటనే బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. మరింత కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్రాథోడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, పిఆర్టియూ రాజేంద్రనగర్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీనివాససాగర్, పిఆర్టియూ స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ రాజశేఖర్గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు సాయిప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.



# వికాస వేదిక సాహితీ సంస్థ ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో మేడే కవి సమ్మేళనం

## ఘనంగా కవి బుక్కా సత్యనారాయణ జన్మదిన వేడుకలు



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా వికాస వేదిక సాహితీ సంస్థ ఖమ్మం జిల్లా వారు మామిళ్ళగూడెం నందు గల వెంకట తులసి టవర్స్ లో సంస్థఉపాధ్యక్షులు రెంటాల చిన్న హుస్సేన్ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథులుగా సంస్థ గౌరవ సలహాదారుడు నామవరపు కాంతేశ్వర రావు, తోటపల్లి సృజన్ కుమార్ ముఖ్య అతిథులుగా సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్ జిల్లా కార్యదర్శి తిరుమలగిరి శ్రీనివాస్ సంస్థ రాష్ట్ర గౌరవాధ్యక్షులు బి.సత్యనారాయణ రిటైర్ జిల్లా పరిశ్రమల శాఖ అసిస్టెంట్ జాయింట్ డైరెక్టర్ కలకొండ అజయ్ కుమార్ పెదనాగారం మాజీ సర్పంచ్ కొమ్ము ఉపేంద్ర పుల్లయ్య పాల్గొన్న ఈ సభలో ముందుగా వికాస వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ప్రముఖ కవి స్వర్ణ నంది పురస్కార గ్రహీత డాక్టర్ బుక్క సత్యనారాయణ జన్మదినం కూడా ఇదే రోజు కావడం వలన వారిని పూలమాలలతో బొకేలతో జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. వారు మే డే సందర్భంగా మాట్లాడుతూ 19వ శతాబ్దంలో యూరప్ అమెరికాలో కార్మికులకు తక్కువ జీతాలు ఎక్కువ పని గంటలతో అధిక శ్రమతో బాధపడే వారిని ఈ పరిస్థితుల్లో వారు హక్కుల కోసం పోరాడినప్పుడు చాలామంది ప్రాణాలు కోల్పోయారని వారి రక్తానికి ప్రతీకంగా ఎర్రజెండా కార్మిక ఉద్యమాన్ని కి చిహ్నమైందని తెలిపారు. ఇంకను అమెరికా ఇజ్రాయిల్ కలిసి ఇరాన్ పై చేస్తున్న దురాక్రమణ యుద్ధాన్ని వ్యతిరేకించాలన్నారు. 4 లేబర్ కోడు లను తక్షణమే రద్దు చేయాల్సిన అవసరం ఉన్నది. 29 చట్టాలను యధావిదంగా అమలు చేయాలని ఆయిల్ నిల్వలు కొల్లగొట్టేందుకు ఇరాన్ పైన అమెరికా ఇజ్రాయిల్ దురాక్రమణ యుద్ధం వెంటనే ఆపాలని అమెరికాఇజ్రాయిల్ సామ్రాజ్యవాదం నశించాలని భారతదేశంలోని సహజ వనరులను గనులను ఫ్యాక్టరీలను భూములను స్వదేశీ విదేశీ కార్పొరేట్లకు బడా పెట్టుబడిదారులకు కారు చౌకగా కట్టబెట్టడాన్ని విరమించుకోవాలని ప్రభుత్వ రంగ సంస్థలలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని పని భద్రత ఉపాధి ఉద్యోగ భద్రత సమ్మె హక్కు మాట్లాడే హక్కుగా ప్రశ్నించే హక్కులకై వేతనాల పెంపు దలకై ఉద్భవించే హక్కుల అమలుకై భారత కార్మిక వర్గం పోరాడాలని ఫాసిస్ట్ మత రాజకీయాలు నశించాలనిచికాగో అమరవీరుల స్ఫూర్తితో ప్రభుత్వ రంగాలను ఆర్టీసీ, సింగరేణి ఎలక్ట్రిసిటీ ఎన్టిపిసి విశాఖ ఉక్కు ఆర్ రైల్వే ఎల్ఐసి బ్యాంకింగ్ తదితర ప్రజాసేవ రంగాల భద్రతకై ఉద్యమాలు చేపట్టాలని,భవన నిర్మాణరంగం ఆటో మోటార్ రంగాలలోని కార్మికుల సంక్షేమ పథకాలు అమలు చేయాలని అలాగే భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నిధులను ఇతర రంగాలకు మళ్లించకుండా వారి సంక్షేమ ఖర్చు చేయాలని వీటిని సాధించేవరకు కార్మికులు శ్రమజీవులు అంతా ఐక్యంగా ఉద్భవించాల్సిన అవసరం ఉందని వారు ఈ సభలో మాట్లాడారు. ఈ సభను ఉద్దేశించి ఆదేశ్వరావు సృజన్ కుమార్ అజయ్ కుమార్ లెజెండ్ శ్రీనివాస్ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం గురించి వివరించారు.ఈ సభలో మే డే సందర్భంగా వివిధ రంగాలలో మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేయుచున్న పారిశుద్ధ్య కార్మికులు భవన నిర్మాణ కార్మికులు వృత్తి దారులు ఆర్టీసీ కార్మికులు ఆటో కార్మికులను వారి సేవలను కొనియాడుతూ వారిని ఘనంగా సత్కరించారు.ఈ సభలో కవి సమ్మేళనం పంజాల ఐలయ్య అధ్యక్షతన మే డే సందర్భంగా వారి వారి కవితలను సుమారు 30 మంది అంతర్జాతీయ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని వారు వారి యొక్క కవితా శీర్షికలను సభలో వినిపించారు.ఈ కవి సమ్మేళనంలో ప్రముఖ కవులు కలావత్ సితులా నాయక్ కొత్తపల్లి కృష్ణారావు ఎడబల్లి శైలజ తిరుమలగిరి శ్రీనివాసరావు రెంటాల చిన్న హుసేన్ మలిశెట్టి కృష్ణమూర్తి నల్ల కృష్ణమూర్తి శైలు యనమనగండ్ల రాజేందర్ కట్టెకోల చిన నరసయ్య రౌతు రవి తదితర కవులు గాయకులు రచయితలు పాల్గొన్నారు.ఈ సభలో జరిగిన సంస్థ గౌరవ అధ్యక్షులు బుక్క సత్యనారాయణ జన్మదినం సందర్భంగా వారి స్నేహితులు గ్రౌండ్ వాకర్ అసోసియేషన్ సభ్యులు జిల్లా పంచాయతీ అధికారుల సంఘం టీఎన్జీవో అనుబంధం మునిసిపల్ ఉద్యోగుల పోరం సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాస్ మునిసిపల్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బురి వెంకటేశ్వర్లు వెంకట తులసి టవర్స్ నివాసులు పాల్గొని సత్యనారాయణ ను పూలదండలు బొకేలతో ఘనంగా సత్కరించి వారికి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.



## నాణ్యతతో అభివృద్ధి పనులు చేపట్టాలి

**మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండక్ల నరేందర్‌రెడ్డి**

**గండిపేట(క్రైం మిర్రర్):** అభివృద్ధి పనుల్లో లోపాలు లేకుండా నాణ్యతతో నిర్వహించాలని మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండక్ల నరేందర్‌రెడ్డి సూచించారు. మణికొండ డివిజన్‌లోని శ్రీ లక్ష్మీనగర్ కాలనీలో ప్యాచ్‌వర్క్ పనులను ఆయన శనివారం ప్రారంభించారు. నాణ్యమైన క్వాలిటీతోనే వర్క్ చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో బి.రవికాంత్‌రెడ్డి, కాంట్రాక్టర్ కట్ట బ్రహ్మన్న తదితరులున్నారు.

## ఈ నెల 4వ తేదీన ఆర్డీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రెవెన్యూ డివిజనల్ అధికారి, నోడల్ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ నెల 4వ తేదీన ఆర్డీవో, రాజేంద్రనగర్ కార్యాలయంలో, డివిజన్ లెవెల్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ డివిజన్‌లోని అధికారులు పాల్గొంటారన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోని తమ సమస్యలను వివరించాలని వాటికి సాధ్యమైనంత త్వరగా పరిష్కారాలు చూపిస్తామన్నారు.

## అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పెద్దపీట

**రాజేంద్రనగర్‌నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్**

**గండిపేట(క్రైం మిర్రర్):** అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని రాజేంద్రనగర్‌నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. శంషాబాద్ మండలంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్‌ముదిరాజ్, ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్‌లు ముఖ్యఅతిథులుగా హాజరైయ్యారు. నర్కూడ గ్రామానికి చెందిన 12 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెకుక్కలను అందించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, నర్కూడ గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్‌యాదవ్, ఎమ్మార్వో రవీందర్ దత్తు, నీరటి రాజుముదిరాజ్, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు,మాజీ జెడ్‌పిటిసి శ్రీనివాస్, వర్క్ సభ్యులు రాజుయాదవ్, తదితరులు పాల్గొన్నారు

## ప్రధానమంత్రి నరేంద్రమోడీ సభను విజయవంతం చేద్దాం



**గండిపేట(క్రైం మిర్రర్):** భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ సభను విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని రంగారెడ్డి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్ బంటు, సన్వెల్లి ప్రభాకర్‌రెడ్డి, మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండకళ్ల నరేందర్‌రెడ్డిలు అన్నారు. మణికొండ, నెక్నాంపూర్ డివిజన్‌ల బీజేపీ నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని శనివారం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీన సాయంత్రం భారతదేశ ప్రధాని నరేంద్రమోడీ సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌కి రానున్న నేపథ్యంలో స్వాగతం పలికేందుకు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ బీజేపీ అధ్యక్షులు బి.రవికాంత్‌రెడ్డి, జి.వినోద్, ప్రధాన కార్యదర్శి కంకణాల శివరాంరెడిడ్డ, వైస్ ప్రెసిడెంట్ వర్డ్స్ మధు, మాజీ కోఆప్షన్ సభ్యులు జే.సిద్ధప్ప, మహిళా మోర్చా అధ్యక్షురాలు అనిత అప్పల, ఓబీసీ మోర్చా సభ్యులు బి.కుమార్, ఈ.నర్సింగరావు, ఎన్.గణేష్, రంగబాబు, దిలీప్ కక్కడ్, రఘు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలానగర్ పోలీసులకు ఉచిత ఆరోగ్య శిబిరం... ఆరోగ్యంపై సీఐ కీలక సూచనలు!




**బాలానగర్, మే 02 (క్రైమ్ మిర్రర్) :** శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం శ్రమించే పోలీసుల కోసం బాలానగర్ పోలీస్ స్టేషన్ లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. నిరంతర ఒత్తిడితో కూడిన విధుల్లో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదనే ఉద్దేశంతో బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది కోసం శనివారం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆర్ఎన్సీ హాస్పిటల్స్ సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో నిపుణులైన వైద్యులు సిబ్బందికి పలు పరీక్షలు నిర్వహించారు. జనరల్ చెకప్, కంటి పరీక్షలు, షుగర్, బీపీతో పాటు కార్డియాలజీ, కీళ్ల నొప్పులకు సంబంధించిన పరీక్షలు చేశారు. పరీక్షల అనంతరం సిబ్బందికి ఉచితంగా మందులు అందజేసి, తగు జాగ్రత్తలు సూచించారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ"పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో మానసిక, శారీరక ఒత్తిడికి లోనవుతుంటారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి. సరైన సమయంలో భోజనం, యోగా, ధ్యానం వంటివి అలవర్చుకోవాలి" అని కోరారు. వైద్య సేవలు అందించిన ఆర్ఎన్సీ హాస్పిటల్ బృందానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రమాదాల నివారణకు ముందడుగు వేసిన యువత గూడాపూర్ యువత





**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండలంలోని గూడపూర్ గ్రామంలో ప్రధాన రహదారిపై ఏర్పడిన ప్రమాదకరమైన గుంట వలన ప్రయాణికులు ఇబ్బందులు పడుతుండడంతో గ్రామానికి చెందిన రాజీవ్ యూత్ అసోసియేషన్ సభ్యులు కాంక్రీట్తో గుంటను పూడ్చివేసి సామాజిక పాదయాత్రను చాటుకున్నారు. గతంలో నీటి పైప్లైన్ మరమ్మత్తుల కోసం గుంటను తీసి అధికారులు యాది మర్చడంతో ..యువత ముందుకు వచ్చి చేసిన పనికి గ్రామస్థులు అభినందిస్తున్నారు.

## అల్లందేవి చెరువు గ్రామంలో ఘనంగా బడిబాట కార్యక్రమం



**సంస్థాన్ నారాయణపురం, మే 02(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా, సంస్థాన్ నారాయణపురం మండల అల్లందేవిచెర్వు గ్రామంలో గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనకసేన ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు, ముఖ్యంగా పిల్లల తల్లిదండ్రులకు విద్య ప్రాముఖ్యతను వివరించారు. గ్రామంలో ప్రస్తుతం ఉన్న పాఠశాల అభివృద్ధి కోసం ఎలావున్నావు ఈఎల్వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ సహకారంతో ఐదు తరగతి గదులతో నూతన భవనం నిర్మాణం జరుగుతున్నదని తెలియజేశారు.అదనంగా, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రైవేట్ ఉపాధ్యాయులను నియమించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.పాఠశాల సమయం అనంతరం విద్యార్థులకు ప్రత్యేకంగా ట్యూషన్ సదుపాయం కూడా కల్పించబడుతుందని పేర్కొన్నారు. దీంతో పిల్లలకు మంచి విద్యా వాతావరణం అందించబడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ ప్రజలు ప్రభుత్వ పాఠశాలపై విశ్వాసం వ్యక్తం చేస్తూ, తమ పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తామని సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముక్కర్ల కవిత స్వామి యాదవ్ వార్డు సభ్యులు అంతటి శివశంకర్ గౌడ్,మాజీ వార్డు సభ్యులు గుండు జంగయ్య గౌడ్, విద్యా కమిటీ చైర్మన్ సుర్వి అలివేలు,అంగన్వాడి టీచర్ సుర్వి ప్రేమలత,గ్రామ పెద్దలు,మహిళలు, తల్లిదండ్రులు,పిల్లలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మొర పెట్టుకున్న పట్టించుకొని విద్యుత్ శాఖ...కాలి పోయిన ఫామ్ ఆయిల్ చెట్లు

**విద్యుత్ ఘాతానికి గుర్రై కాలిపోయిన ఫామ్ ఆయిల్ చెట్లు**

**ఎలగలగూడెంలో ఘటన..అధికారుల నిర్లక్ష్యంపై మండిపడ్డ ప్రదీప్ రెడ్డి**



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మొర పెట్టుకున్న విద్యుత్ అధికారులు పట్టించుకోవడంతో పామ్ ఆయిల్ చెట్లు కాలిపోయిన ఘటన మునుగోడులో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే నల్లగొండ జిల్లా మునుగోడు మండలములోని ఎలగలగూడెంలో మేకల నారాయణరెడ్డి సర్వే నంబర్ 71 లో పామ్ ఆయిల్ తోటలో విద్యుత్ వైర్లు అల్లుకుపోయి షార్ట్ సర్క్యూట్ తో చెట్లు కాలిపోయాయి..అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోక పోవడంతోనే ఈ దురదృష్టకర ఘటన జరిగిందని ,వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి న్యాయం చేయాలని టిపిసిసి ప్రచార కార్యదర్శి మేకల ప్రదీప్ రెడ్డి డిమాండ్ చేశారు..లేనియెడల విద్యుత్ అధికారులు తగిన మూల్యం చెల్లించవలసి ఉంటుందని హెచ్చరించారు..గ్రామంలో లూప్ లైన్లు గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.



## ధర్మమే మన శ్వాస--ఐక్యతే మన బలం

**శివరాంపల్లి హిందూ మహా సమ్మేళనం అధ్యక్షులు మల్లెల శ్రీనివాస్‌రెడ్డి**

**శివరాంపల్లి శిశుమందిర్‌లో ఘనంగా హిందూ మహా సమ్మేళనం**

**గండిపేట(క్రైం మిర్రర్):** ధర్మమే మన శ్వాస--ఐక్యతే మన బలం అని శివరాంపల్లి హిందూ మహా సమ్మేళనం అధ్యక్షులు మల్లెల శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం శివరాంపల్లి శిశు మందిర్ పాఠశాలలో హిందూ మహాసమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సమావేశంలో ధర్మ పరిరక్షణతో పాటు సమాజంలోని అన్ని వర్గాల మధ్య ఐక్యతను పెంపొందించే అంశాలపై ప్రధానంగా చర్చించారు. సమాజ పెద్దలు, యువత, స్థానిక ప్రతినిధులు, కమిటీ సభ్యులు చురుకుగా పాల్గొని సమ్మేళనాన్ని విజయవంతం చేశారు. ఐక్యత, సాంస్కృతిక విలువలు, సామూహిక బాధ్యతల ప్రాముఖ్యతను స్పష్టంగా ప్రస్తావించారు. ఈ కార్యక్రమం పూర్తిగా సామాజిక సమరసత, సమాజ శ్రేయస్సు కోసమే నిర్వహించామని దీనికి ఎలాంటి రాజకీయ సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎస్.చంద్రరెడ్డి, కమిటీ సభ్యులు, శివరాంపల్లి పెద్దలు పాల్గొన్నారు.

## పుట్టపాకను సందర్శించిన యాదాద్రి కలెక్టర్



**సంస్థాన్ నారాయణపురం, మే 02(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి శనివారం నారాయణపురం మండలం పుట్టపాక గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికుల ఇండ్లను సందర్శించి, వారు తయారు చేస్తున్న వస్త్రాలు, వారి నైపుణ్యాన్ని పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు.తదుపరి పుట్టపాక గ్రామానికి చెందిన పద్మశ్రీ గజం గోవర్ధన్ ను,జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత గజం నర్మదా లను కలుసుకుని చేనేత రంగంలోని నైపుణ్యం, విశిష్టత, గొప్పతనం గురించి అవగాహన పొందారు.అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ గృహాలను సందర్శించి త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు . అలాగే పుట్టపాక గ్రామంలోని క్లస్టర్ భవనాన్ని పరిశీలించి, చేనేత కార్మికులతో ముచ్చటించి వారికి అవసరమైన సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా చేనేత కార్మికులు డిజైనింగ్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, సహకార సంఘాలలో సభ్యత్వాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా గజం గోవర్ధన్ పుట్టపాక క్లస్టర్ భవనానికి కాంపౌండ్ వాల్ నిర్మాణం మంజూరు చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ ని అభ్యర్థించారు.దీనికి జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో వి శేఖర్ రెడ్డి , నారాయణపురం తహసీల్దార్,ఎంపీడీవో, గ్రామ సర్పంచ్ గజం అనిత సత్యనారాయణ పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం





గండిపేట(క్రైం మిర్రర్): రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్‌లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని న్విహించారు. శంషాబాద్ ఎస్‌హెచ్‌వో, ఎస్సైలు, బృందంతో కలిసి ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్, ఎమ్మెల్సీ, ఇతర ప్రముఖులు, జిల్లా డివిజన్ అధికారులు అధ్యక్షత వహించారు. శంషాబాద్, రాజేంద్రనగర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ తరపున మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, నమోదైన కేసుల గురించి వివరించి అవగాహన కార్యక్రమాలు చేపట్టారు.

# గిరిజన భూమి మాయం...



## అధికార దాహంతో మాజీ ఎంపీపీ దందా!

- గిరిజనులకు చెందిన 2.38 ఎకరాల భూమి వివాదం
- ధరణి రికార్డుల్లో అక్రమ మార్పులు చేశారని ఆరోపణలు
- మాజీ ఎంపీపీపై బాధితుల తీవ్ర ఆరోపణలు
- భూమి విక్రయం ద్వారా లాభం పొందినట్లు ఆరోపణ
- అధికారుల జోక్యం కోరుతున్న బాధితులు
- ధరణి రికార్డుల్లో మార్పులు చేసి 2.38 ఎకరాల భూమి అక్రమ రిజిస్ట్రేషన్
- బాధితుల ఆవేదన

**నర్సాపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 02:** మెదక్ జిల్లా శివ్వంపేట మండలం బిక్య తాండ పరిధిలో గల గిరిజనులకు చెందిన భూమి అక్రమంగా రికార్డుల నుంచి మాయం చేసి రిజిస్ట్రేషన్ చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది. సర్వే నంబర్ 315/37/2లో గల మొత్తం 2.38 ఎకరాల భూమి గిరిజన వ్యక్తి తేజవత్ బద్రియ వారసులకు చెందినదిగా బాధితులు తెలిపారు. బాధితుల వాదన ప్రకారం, బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, అప్పట్లో పనిచేసిన ఎమ్మార్వో, సర్వేయర్‌లతో కలిసి కుట్ర పన్ని ఈ భూమికి సంబంధించిన అసలు రికార్డులను ధరణి పోర్టల్ నుంచి తొలగించి, తన సొంత అన్న కల్లూరి హనుమంతరావు పేరుమీద అక్రమంగా నమోదు చేయించినట్లు ఆరోపిస్తున్నారు. ఈ ప్రక్రియలో భూమి లేని వ్యక్తులను సాక్షులుగా చూపించి రిజిస్ట్రేషన్ పూర్తి చేసినట్లు వారు వెల్లడించారు.తదుపరి, కల్లూరి హనుమంతరావు ఈ భూమిలో 2.00 ఎకరాలను బండారి సుబ్బ సత్యనారాయణ కు మరో 0.25 గుంటలను బండారి లక్ష్మికి విక్రయించి భారీ మొత్తంలో డబ్బు ఆర్జించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం మిగిలిన 0.13 గుంటల భూమి మాత్రం ఇంకా కల్లూరి హనుమంతరావు పేరుమీదనే కొనసాగుతున్నట్లు బాధితులు పేర్కొన్నారు.ఈ ఘటనపై బాధితులు పలుమార్లు మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణను సంప్రదించినప్పటికీ, ఎటువంటి స్పందన లేకపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యామని తెలిపారు. తమకు న్యాయం చేయాలని, గిరిజనుల హక్కులను కాపాడాలని అధికారులను వేడుకుంటున్నారు. బిక్య తాండకు చెందిన గిరిజనులు మాట్లాడుతూ... “మా పూర్వీకుల నుంచి వస్తున్న భూమిని ఇలా అక్రమంగా తీసుకోవడం అన్యాయం. మా జీవనాధారం అయిన భూమిని తిరిగి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం” అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారం వెలుగులోకి రావడంతో స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. గిరిజనుల భూముల రక్షణకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. సంబంధిత అధికారులు ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని, బాధితులకు న్యాయం చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల బాధ్యత:కలెక్టర్ కుమార్ దీపక్

**ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి 100 కోట్లు**

**ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ విద్య: ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు**





**మంచిర్యాల,మే 2: (క్రైమ్ మిర్రర్) :** విద్యార్థుల భవిష్యత్తును ఉపాధ్యాయులు బాధ్యతగా తీసుకుని కృషి చేస్తేనే ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతాయని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పద్మనాయక కల్యాణ మండపంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య, మేయర్ దర్నీ మధుకర్ పాల్గొన్నారు.ప్రభుత్వం విద్యా రంగానికి ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించామని కలెక్టర్ తెలిపారు.పాఠశాలలలో ప్రహరీ గోడలు, త్రాగునీరు, విద్యుత్,మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించడం ద్వారా బోధన నాణ్యతను మెరుగుపరుస్తున్నామని చెప్పారు.లక్షెట్టిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ ఏడాది సుమారు వెయ్యి మంది విద్యార్థులు చేరడం ప్రభుత్వ విద్యపై పెరుగుతున్న నమ్మకానికి నిదర్శనమని తెలిపారు. జిల్లా పరిషత్ పాఠశాలల్లో ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి పనులు పూర్తయ్యాయని వివరించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో సదుపాయాలతో పాటు నాణ్యమైన విద్య అందిస్తున్నామని చెప్పారు.విద్యార్థులు ఆసక్తిగా తరగతులకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు అనుకూల వాతావరణం కల్పించాలని సూచించారు. వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించి తల్లిదండ్రుల్లో ప్రభుత్వ విద్యపై విశ్వాసం పెంచాలని కోరారు. మధ్యాహ్న భోజనంలో పౌష్టికాహారం అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు కర్తవ్యని బద్ధతతో పనిచేస్తేనే విద్యార్థుల ప్రతిభ వెలుగులోకి వస్తుందని అన్నారు. కేవలం లెక్కలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ఫలితాలు చూపాలని సూచించారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల విజ్ఞానాన్ని విద్యార్థులకు అందించి వారిని ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలని కోరారు.నియోజకవర్గంలో విద్యా అభివృద్ధికి సుమారు రూ.100 కోట్లతో పనులు చేపడుతున్నామని,యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ద్వారా మరింత నాణ్యమైన విద్య అందించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సీతాలాదేవి సమేత మడివాల మాచయ్య స్వామి, నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న



**సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఒట్టి కొట్టి శేఖర్**

**సంస్థాన్ నారాయణపురం, మే 02(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లాసంస్థాన్ నారాయణపురం మండలం మల్లారెడ్డిగూడెం గ్రామంలో శ్రీ సీతాలాదేవి సమేత మడివాల మాచయ్య స్వామి, గణపతి, శివలింగం, నందీశ్వర ఈదమ్మ, పోతరాజు నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఒట్టి కోటి శేఖర్. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.